# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 07, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఉపాధి కూలీల ప్రాణాలకు భద్రతా లేకుండా పోయింది. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ఎండ తీవ్రతతో పనిచేసే ప్రాంతాల్లో కూలీలు అవస్థలు పడుతున్నారు. కేవలం పది రోజుల్లోనే ఇద్దరు కూలీలను వడదెబ్బ రూపంలో మృత్యువు కబళించింది. కూలీలు పనిచేసే ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పిం చేందుకు అధికారులు చర్యలు చేపట్టక పోవడం పై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెందిన కొత్త కొండ దేవవ్వ (58) అనే మహిళ కూలి వడదెబ్బతో సోమవారం మృతి చెందింది.

# కూలీలకు భద్రతేదీ..?



- వడదెబ్బకు ఉపాధి కూలీలు బలి
- పది రోజుల్లో ఇద్దరు కూలీల మృత్యువాత
- మొన్న కనగర్తిలో కూలీ మృతి
- నేడు మర్తనపేటలో
- వడదెబ్బతో మహిళా కూలీ మృతి
- పని ప్రదేశాల్లో సౌకర్యాలు శూన్యం
- ఎండ తీవ్రతకు కూలీల అవస్థలు
- పర్యవేక్షించని అధికారులు

2లో



## ఆస్తి కోసం కన్నబిడ్డలనే కడతేర్చిన కసాయి తండ్రి

### నలుగురి అరెస్ట్ సిపి గౌష్ ఆలం

3లో

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జూబ్లీనగర్‌లో సంచలనం సృష్టించిన కవల ఆడపిల్లల హత్య కేసును కరీంనగర్ రూరల్ పోలీసులు 48 గంటల్లోనే చేదించారు. కన్నతండ్రే కాలయముడిలా మారి ఇద్దరు చిన్నారులను బావిలో ముంచి చంపినట్లు విచారణలో తేలిందనీ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడించారు.సోమవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ నిర్వహించి సిపి వివరాలు వెల్లడించారు.





2లో

## పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

# ఘటన కలకలం...?

రాయికల్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రాయికల్ పట్టణానికి ప్రక్కనే ఉన్న ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతుంది. లభించిన విశ్వసనీయ సమాచారం ప్రకారం, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ఓ విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు నువ్వు ఫెయిల్ అవుతావు" అంటూ పదేపదే బెదిరించడం, అవమానకరంగా తిడడం వల్ల అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. దీంతో ఆ విద్యార్థి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.

ప్రధానోపాధ్యాయుడి వేదింపులే కారణమా...? విషయాన్ని దాచిపెట్టే ప్రయత్నం అలస్యంగా వెలుగులోకి



## అంజన్న ఆలయం పై పర్యవేక్షణ లోపమే కారణమా? ..

- హనుమాన్ జయంతి ఆదాయం తగ్గుముఖం..
- టెండర్ల ప్రక్రియ లోనూ దక్కని ఆదాయం..
- ఆదాయ మార్గాలపై నిర్లక్ష్యమేల? భక్తుల ఆగ్రహం

2లో

మల్యాల ప్రభాతవార్త ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పట్ల పర్యవేక్షణ లోపం వల్లే క్రమేపి ఆదాయం పై ఎఫెక్ట్ చూపుతోందని భక్తులు వాపోతున్నారు, ఇప్పటికే కనీస సౌకర్యాలు లేక సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఎన్నో అవస్థలు పడుతూ స్వామి వారిపై భారం వేసుకొని దర్శనం చేసుకుని వెళ్ళిపోతున్న తరుణంలో ఆలయ ఆధ్వర్యంలో వివిధ వ్యాపారాల నిర్వహణకు చేపడుతున్న టెండర్ల లో కూడా ఆలయానికి సమకూరాల్సిన ఆదాయ వనరులు తగ్గిపోతున్నాయి, అంతేకాకుండా మొన్న మూడు రోజులపాటు జరిగిన హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా కూడా గత ఏడాది కంటే ఈసారి భక్తులు పెరిగినా కూడా ఆదాయం తగ్గిపోవడం పలువురుని విస్మయానికి గురి చేస్తుంది,

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చిలువకోడూరు గ్రామంలో నిర్వహించిన దాసరి మోనిక మధుసూదన్ ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించి న మంత్రి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలువకోడుర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 24 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 107 మంది లబ్ధిదారులకు సుమారు రూ.28 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. అదే గ్రామానికి చెందిన కాస లక్ష్మీర్నాజ అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్ఓసీ (ఎల్ఓసీ)ను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహిళా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి మజీద్ , ఆర్ ఐ జీవన్, ఎంపీడీవో రవీందర్రావు, ఎంపివో ప్రదీప్, ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్ దీటి మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్, ఒరగంటి తిరుపతి, కాశ అంజలి గంగాధర్, జెల్ల అఖిల అనిల్, కాసం రాజశేఖర్, ముల్కల శిరీష శ్రీనివాస్, బెక్కెం గంగారాం, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి హరికిరణ్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూలీలకు భద్రతేదీ..?

### వడదెబ్బకు ఉపాధి కూలీలు బలి

### పది రోజుల్లో ఇద్దరు కూలీల మృత్యువాత

### మొన్న కనగర్తిలో కూలీ మృతి

### నేడు మర్తనపేటలో వడదెబ్బతో మహిళా కూలీ మృతి

### పని ప్రదేశాల్లో సౌకర్యాలు శూన్యం

### ఎండ తీవ్రతకు కూలీల అవస్థలు

### పర్యవేక్షించని అధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఉపాధి కూలీల ప్రాణాలకు భద్రతా లేకుండా పోయింది. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ఎండ తీవ్రతతో పనిచేసే ప్రాంతాల్లో కూలీలు అవస్థలు పడుతున్నారు. కేవలం పది రోజుల్లోనే ఇద్దరు కూలీలను వడదెబ్బ రూపంలో మృత్యువు కబళించింది. కూలీలు పనిచేసే ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడం పై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెందిన కొత్త కొండ దేవవ్వ (58) అనే మహిళ కూలి వడదెబ్బతో సోమవారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవవ్వ ఎప్పటిలాగే ఉపాధి పనికి గ్రామ శివారులోకి ఇతర కూలీలతో కలిసి వెళ్ళింది. పనిచేస్తున్న సమయంలో ఒక్కసారిగా దేవవ్వ అక్కడే కుప్పకూలిపోవడంతో తోటి కూలీలు గమనించి సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని మృతి చెందింది. పది రోజుల క్రితం కనగర్తి గ్రామానికి చెందిన పులి రవి అనే కూలీ ఉపాధి పనులకు వెళ్లి వడదెబ్బతో మృతి చెందాడు. ఇలా పది రోజుల్లోనే ఇద్దరు ఉపాధి కూలీలు మృత్యువాత పడడంతో కూలీల్లో భయాందోళన మొదలైంది. పని ప్రదేశాల్లో సౌకర్యాలు కరువు వికసిత భారత్ జీ రాం జీ పథకం లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. పనిచేస్తున్న కూలీలకు ఎండ తీవ్రతను తట్టుకునేలా చలవ పందిర్లు లేక, టెంటు సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. అంతేకాకుండా పనిచేస్తున్న సమయంలో కూలీకి ఏదైనా గాయం కలిగితే ప్రథమ చికిత్స చేసుకునేందుకు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు అందుబాటులో లేకుండా పోయాయి. అదేవిధంగా కూలీలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో వారే ఇంటి నుండి నీళ్లను తీసుకపోయే పరిస్థితి నెలకొంది. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కొన్నిచోట్ల అందుబాటులో ఉన్నప్పటికి, మిగతా ప్రాంతాల్లో లేకుండా పోయాయి. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో అధికారులు పర్యవేక్షించాల్సి ఉండగా అటువైపు కన్నీటి చూడకపోవడంతోనే కూలీలకు సౌకర్యల ఏర్పాట్లు మృగ్యమవుతున్నాయి. ఇద్దరు కూలీల బలి ఉపాధి పనులకు వెళ్లిన ఇద్దరు కూలీలు వడదెబ్బతో మృత్యువాత పడ్డారు. మర్తనపేట గ్రామానికి చెందిన కొత్తకొండ దేవవ్వ సోమవారం వడదెబ్బతో మృతి చెందగా, పది రోజుల క్రితం కనగర్తి గ్రామానికి చెందిన పులి రవి అనే కూలీ సైతం వడదెబ్బకు బలయ్యాడు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పనుల కార్యక్రమాన్ని తగ్గించే ప్రయత్నంలో ఉండగా, వడదెబ్బ తాకిడికి కూలీలు మృతి చెందడంతో మిగతా కూలీలు పనులకు వెళ్లేందుకు జంకుతున్నారు. ఏది ఏమైనా ఉపాధి కూలీలకు వడదెబ్బ శోకకుండా, వారి ప్రాణాలకు భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు.




### పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

# ఘటన కలకలం...?

### ప్రధానోపాధ్యాయుడి వేదింపులే కారణమా...?

### విషయాన్ని దాచిపెట్టే ప్రయత్నం అలస్యంగా వెలుగులోకి

**రాయికల్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రాయికల్ పట్టణానికి ప్రక్కనే ఉన్న ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతుంది. లభించిన విశ్వసనీయ సమాచారం ప్రకారం, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న ఓ విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు "నువ్వు ఫెయిల్ అవుతావు" అంటూ పదేపదే బెదిరించడం, అవమానకరంగా తిడడం వల్ల అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. దీంతో ఆ విద్యార్థి పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఆ విద్యార్థి జగిత్యాల జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇప్పటికే తెలుగు, హిందీ, ఇంగ్లీష్ పరీక్షలు రాసిన ఆ విద్యార్థి, ఈ ఘటన కారణంగా మిగతా పరీక్షలకు హాజరుకాలేని పరిస్థితి ఏర్పడింది. వైద్యులు, అలాగే కొందరు ఉపాధ్యాయులు ప్రశ్నించినప్పుడు, తాను ఈ చర్యకు పాల్పడటానికి ప్రధాన కారణం ప్రధానోపాధ్యాయుడి అవమానకర ప్రవర్తనేనని విద్యార్థి తెలిపినట్లు సమాచారం. ఇక ఈ ఘటనను బయటకు రాకుండా దాచిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత ప్రధానోపాధ్యాయుడి ప్రవర్తనపై ఇప్పటికే పలు విమర్శలు ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. గుట్కా నములుతూ పాఠశాలలో విద్యార్థులను అవమానించడం వంటి ఆరోపణలు కూడా ఉన్నాయి. తనపై వచ్చిన ఆరోపణలను తప్పించుకునేందుకు విద్యార్థిపై మత్తు పదార్థాలు, ప్రేమ, వ్యక్తిగత అంశాల పేరుతో ఆరోపణలు మోపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిజంగా అలాంటి అంశాలు ఉన్నట్లయితే, ముందుగానే ఉన్నతాధికారులకు తెలియ జేయాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయుడిదే అంటున్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని, విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ప్రేరేపించినందుకు క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, విద్యార్థి చికిత్స ఖర్చును బాధ్యులపై వేయాలని, అలాగే విద్యార్థి భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని పలువురు కోరుతున్నారు. తండ్రి లేని ఆ విద్యార్థి ప్రాణాపాయ స్థితిలో ఉండటం పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.





## అంజన్న ఆలయం పై పర్యవేక్షణ లోపమే కారణమా? ..

### హనుమాన్ జయంతి ఆదాయం తగ్గుముఖం..

### టెండర్ల ప్రక్రియ లోనూ దక్కని ఆదాయం..

### ఆదాయ మార్గాలపై నిర్లక్ష్యమేల? భక్తుల ఆగ్రహం

**మల్యాల ప్రభాతవార్త** ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పట్ల పర్యవేక్షణ లోపం వల్లే క్రమేపి ఆదాయం పై ఎఫెక్ట్ చూపుతోందని భక్తులు వాపోతున్నారు, ఇప్పటికే కనీస సౌకర్యాలు లేక సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఎన్నో అవస్థలు పడుతూ స్వామి వారిపై భారం వేసుకొని దర్శనం చేసుకుని వెళ్ళిపోతున్న తరుణంలో ఆలయ ఆధ్వర్యంలో వివిధ వ్యాపారాల నిర్వహణకు చేపడుతున్న టెండర్ల లో కూడా ఆలయానికి సమకూరాల్సిన ఆదాయ వనరులు తగ్గిపోతున్నాయి, అంతేకాకుండా మొన్న మూడు రోజులపాటు జరిగిన హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా కూడా గత ఏడాది కంటే ఈసారి భక్తులు పెరిగినా కూడా ఆదాయం తగ్గిపోవడం పలువురుని విస్మయానికి గురి చేస్తుంది, ఏళ్ల తరబడి కొండగట్టు ఆలయం పాలకుల నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకోక భక్తులు ఇబ్బందులు పడుతుండగా, భక్తుల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం ఆలయానికి చెందుతున్నప్పటికీ , ఇక్కడ మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది, ఆలయానికి గుండెకాయ లాంటి దుకాణాల టెండర్ల ద్వారా వచ్చే ఆదాయమే కాకుండా, సంవత్సరంలో రెండు సార్లు జయంతి ఉత్సవాల ద్వారా కూడా ఆదాయ వనరులు భారీగా సమకూరుతాయి, ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ఏడాదికాల పరిమితితో 14 రకాల దుకాణాలను హక్కులకు దేవస్థానం నిర్వహించిన టెండర్లకు టెండర్ దారులు ముందుకు రాకపోవడం నాలుగు సార్లు వాయిదా పడి చివరికి నెగోషియన్ పద్ధతిన నిర్వహణకై కమిషనర్ కు ప్రతిపాదనలు పంపడం ఆలయ ఆధారానికి ఆదాయం తగ్గుతుందని భక్తులు వాపోతున్నారు, టెండర్ల వాయిదా, ముంచుకొచ్చినా చిన్న జయంతి తదితరాంశాల పట్ల పూర్తిస్థాయి పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఆలయానికి చెందాల్సిన ఆదాయం చెందకుండా పోతుందని అంటున్నారు ,కొండగట్టు అంజన్న దర్శనానికి ప్రతి ఏటా రెండుసార్లు జరిగే చిన్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు లక్షలాదిగా భక్తులు దీక్ష స్వాములు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు, సాధారణ రోజుల్లో సుమారు 20 వేలకు తగ్గకుండానే భక్తులు స్వామివారి దర్శనానికి వస్తుంటారు, శని, మంగళ వారాల్లో 50వేల పైగానే భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు, అయితే ఏప్రిల్ 1 నుండి 3 వరకు జరిగిన హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా 2025 సంవత్సరం కంటే రూ, 3,78040 ఆదాయం తగ్గిపోయింది, 2025 లో లడ్డు, పులిహోర, కేశఖండనము, మాల విరమణ, శీఘ్రదర్శనం తదితర టిక్కెట్ల అమ్మకాల ద్వారా రూ, 1,66,88,320 ఆదాయం సమకూరగా, 2026 చిన్న జయంతికి రూ,1,63,10,290 మాత్రమే ఆదాయం వచ్చింది, ఈ లెక్కన గత ఏడాది కంటే రూ,3,78,040 ఆదాయం తగ్గిపోయింది, ఈ వ్యత్యాసం పై అధికారులు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని భక్తులు పేర్కొంటున్నారు, కాగా, జయంతి సందర్భంగా కేశఖండనం, మాల విరమణ, కేంద్రాల వద్ద టికెట్ల గోల్మాల్ జరిగిందని కూడా ప్రచారం జరిగింది, అంతేకాకుండా అడ్డు అదుపు లేకుండా దర్శనాలు అనుమతి ఇవ్వడం వల్ల ఆలయానికి ఆదాయం తగ్గిందన్న వాదనలు ఉన్నాయి, ఆలయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి, ఆలయానికి ఆదాయ వనరులపై అధికారులు దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు, అధికారులు, సిబ్బంది పనితీరులో జవాబుదారితనం తో పాటు భక్తులకు సౌకర్యాలపై దృష్టి సారించాలని, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వచ్చే పెద్ద జయంతికి పకడ్బందీ వ్యూహంతో ఏర్పాట్లు చేస్తే ఆలయానికి ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయని భక్తులు పేర్కొంటున్నారు, టెండర్ల ప్రక్రియ పట్ల న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఆలయానికి ఆదాయం తగ్గకుండా దుకాణాల టెండర్లు పూర్తిచేసి అంజన్న ఆలయానికి ఆదాయం పెంచే దిశగా పాటుపడాలన్నారు,

# ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 10న ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 10న పెద్దపల్లిలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్‌లో ఆయుష్ వైద్యులతో కలిసి కలెక్టర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం 6:30 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యోగా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు ఆయుష్ ఆసుపత్రి ప్రాంగణంలో నిష్ణాతులైన ఆయుర్వేద, హోమియో,



యునాని వైద్యులచే ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తామని వివరించారు. కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ఈ శిబిరంలో చికిత్స అందించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

### బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ప్రజావాణిలో వినతి



పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేయించి, పంట నష్టంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. చేతికొచ్చిన వరి, మక్కజొన్న, పప్పుధాన్యాలు నేలకూలిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో సుమారు వెయ్యి ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని, ఎకరాకు 40 వేల రూపాయల చొప్పున పరిహారం అందించాలని కలెక్టర్‌ను కోరారు.

## డిమాండ్లు పరిష్కరించకుంటే రేపటి నుండి రాష్ట్రవ్యాప్త మెరుపు సమ్మె

### టివిఏఈజేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** తమ డిమాండ్లు పరిష్కరించకుంటే రేపటి నుండి రాష్ట్రవ్యాప్త మెరుపు సమ్మెకు వెళ్తామని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఆన్ మ్యాన్, పీస్ రేటు మీటర్ రీడర్స్ జెయింట్ యాక్షన్ కమిటీ (టివిఏఈజేఏసీ) జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి అన్నారు. విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్లు రద్దు చేసి ఏపీఎసఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్‌గా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని చేశారు. టీజీఎన్‌పీడీసీఎల్ యాజమాన్యం మొండి వైఖరి వీడి వెంటనే చర్చలు జరపాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 8 నుండి విధులను బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. మార్చి 26 నుండి ఇప్పటివరకు పలు రూపాల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు. రేపు ఏప్రిల్ 7న వరంగల్ టీజీఎన్‌పీడీసీఎల్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, నాయకులు ఎం. ఎల్లయ్య, దాసరి కోటి, గోపతి తిరుపతి, ఆది కొండల్, జంబోజు భాస్కర్, రాపోలు సురేష్ పాల్గొన్నారు.

## యువతిని వేధించిన యువకుడిపై కేసు నమోదు

చందుర్తి ప్రభాతవార్త:

ప్రేమ పేరుతో యువతిని వేధించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై రమేష్ సోమవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన ఓ యువతిని ఇదే మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన గొట్టి ధర్మ తేజ అనే యువకుడు గత కొన్ని రోజుల నుండి ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమో చేసినట్లు తెలిపారు.

**ఇరు వర్గాలపై కేసు నమోదు**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన నామాల నర్సయ్య అనే వ్యక్తి, రామన్నపేట గ్రామానికి చెందిన ఓ యువతీ వివాహ విషయంలో మధ్యవర్తిగా ఉండి ఓ యువకుడితో వివాహం కుదిరించారు. ఈ సంఘటనలో జోగాపూర్ గ్రామానికి చెందిన గొంటి లక్ష్మణ్ అనే వ్యక్తి తన కుమారుడు ధర్మ తేజకు రామన్నపేట చెందిన యువతీతో వివాహం కాకుండా చేశావని, మధ్యవర్తిగా ఉన్న నామాల నర్సయ్య పై గొడవ పడ్డారు. ఈ విషయంలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఇద్దరికీ రక్త గాయాలయ్యాయి. ఈ సంఘటనలో ఇరువురి పిర్యాదు మేరకు నామాల నర్సయ్య, గోంటి లక్ష్మణులపై వేర్వేరుగా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

## జిల్లాలో ఆహార భద్రత, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే మా ప్రాధాన్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో ఆహార భద్రత మరియు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ఫుడ్ లైసెన్స్ అండ్ రిజిస్ట్రేషన్ మేళాలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 40 మంది ఆహార వ్యాపారులకు లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా ఆర్బీఎస్కె కార్యక్రమం కింద విద్యార్థుల ఆరోగ్య స్క్రీనింగ్ కోసం 10 టాబ్లెట్లను పంపిణీ చేశారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ హాస్టళ్లలో పనిచేస్తున్న 180 మందికి పైగా వంట సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ, హైజీన్ మరియు "ఈట్ రైట" అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆహార తయారీ, నిల్వ ప్రక్రియల్లో ఎటువంటి నిరక్ష్యం వహించకూడదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామస్తులైన పెనుకుల కొమురయ్య 54 సంవత్సరాలు అను వ్యక్తి 5 ఏప్రిల్ 2026 ఆదివారం రాత్రి 8 గంటల 30 నిమిషాల సమయంలో తన ఇంటి పైనుంచి కిందకు మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు మెట్ల పైనుంచి కింద పడిపోవడంతో తలకు గాయమైనది ఇది గమనించిన మృతుడి భార్య కుమారుడు మృతుడిని రాత్రి తొమ్మిది గంటల 30 నిమిషాల సమయంలో పెద్దపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ పరీక్షి ంచి చనిపోయినడని తెలిపాడు అని మృతుడి భార్య పెనుగుల భాగ్యమ్మ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు

## పురుగుల మందు తాగి వివాహిత మృతి

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** అదనపు కట్నం కోసం పెట్టిన వేధింపులు భరించలేక వివాహిత పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన శివరాత్రి కవిత, కొమురయ్య దంపతుల పెద్ద కూతురు అశ్విని కి దామర గ్రామానికి చెందిన ఆలకుంట కుమార్ అనే వ్యక్తి ఇచ్చి 11 సంవత్సరాల క్రితం వివాహం చేసినారు. వివాహం జరిగిన నాలుగు సంవత్సరాలు బాగానే కలిసి ఉన్నారు. కట్నం కింద ఐదు లక్షల నగదు, బంగారం పెట్టారు. వారికి ఒక కూతురు (9), బాబు (7) సంతానం కలరు. గత కొన్ని రోజుల నుంచి తన అల్లుడైన కుమార్ తన కూతుర్ని అదనపు కట్నం కింద ఐదు లక్షల రూపాయలు కావాలని వేధించేవాడు అలాగే కుమార్ తండ్రి సారయ్య, అన్న రాజు కూడా వేధించేవారు. గత మూడు నెలల క్రితం పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరుగగా జరిగిన రోజున మధ్యాహ్నం సుమారు రెండు గంటలకు తన అల్లుడు కుమార్ ఇంటికి వచ్చి తన కూతురిని కొట్టడం జరిగింది. తన అల్లుడు నువ్వు మా ఇంటికి వస్తే కట్నం తీసుకొని రావాలి లేదంటే మీ తల్లి గారి ఇంటి వద్దనే ఉండాలని తిట్టి వెళ్లిపోయాడు. అట్టి బాధ తన కూతురు భరించలేక పురుగుల మందు తాగగా వెంటనే జమ్మికుంటలోని విజయసాయి హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళగా అక్కడ డాక్టర్ పరీక్షించి మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని మెడికేర్ ఆసుపత్రికి రిఫర్ చేయగా అక్కడ తన బిడ్డ అశ్విని చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. తన కూతురు చావుకు కారణమైన తన అల్లుడు ఆలకుంట కుమార్, తల్లి లచ్చమ్మ, తండ్రి సారయ్య, అన్న రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ఆస్తి కోసం కన్నబిడ్డలనే కడతేర్చిన కసాయి తండ్రి

- నలుగురి అరెస్ట్

-వివరాలు వెల్లడించిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జూబ్లీనగర్‌లో సంచలనం సృష్టించిన కవల ఆడపిల్లల



హత్య కేసును కరీంనగర్ రూరల్ పోలీసులు 48 గంటల్లోనే చేదించారు. కన్నతండ్రే కాలయముడిలా మారి ఇద్దరు చిన్నారులను బావిలో ముంచి చంపినట్లు విచారణలో తేలిందనీపోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడించారు. సోమవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ప్రెస్ మీట్ నిర్వహించి సిపి వివరాలు వెల్లడించారు. ఈ దారుణానికి సహకరించిన మరో ముగ్గురు కుటుంబ సభ్యులను ఆదివారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కచ్చు శ్రీశైలంకు 2022లో కవల ఆడపిల్లలు జన్మించారు. అయితే, మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, తనకున్న దాదాపు రూ. 2 కోట్ల విలువైన ఆస్తి అంతా ఆడపిల్లల పెళ్లిళ్లకే సరిపోతుందన్న భయం పట్టుకుంది. ఈ క్రమంలోనే పిల్లలను అడ్డు తొలగించుకోవాలని తన తల్లిదండ్రులు, తమ్ముడితో కలిసి పథకం వేశాడు. పథకం ప్రకారం ఏప్రిల్ 3భార్య మోనికను ఇంట్లోనే ఉండమని నమ్మించి, ఇద్దరు కుమార్తెలను (గీతంశి, గీతన్విక) బైక్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడు. ఎవరూ లేని సమయం చూసి పిల్లలను బావిలోకి తోసివేశాడు. ఒక పాప ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. అనంతరం ఏమీ ఎరుగనట్లు పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు వేసి గ్రామస్తులను నమ్మించే ప్రయత్నం చేశాడు. గ్రామస్థుల అనుమానం, పోలీసుల లోతైన విచారణతో నిందితులు గోపాల్‌పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. కచ్చు శ్రీశైలం(29)తండ్రి, కచ్చు అశోక్ (57) తాత, కచ్చు లావణ్య (55) నానమ్మ, కచ్చు రాకేష్ (27) బాబాయ్ లను రూరల్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసును ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సి.ఐ. నిరంజన్ రెడ్డి బృందాన్ని, సి.పి. గౌష్ ఆలం అభినందించారు. హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## దొంగతనాల కేసుల్లో నిందితుడి అరెస్టు

మల్యాలప్రభాతవార్త:



మల్యాల క్రాస్ రోడ్ వద్ద గత నెలలో వివిధ షాపులలో జరిగిన దొంగత నాల కేసుల్లోటి ఆర్ నగర్ కు చెందిన షేక్ హాజీర్ (21) అనే నిందితుడిని సోమ వారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## రైలు ఢీ కొని వ్యక్తి మృతి

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కొలనూరు రైల్వే స్టేషన్ లో రైల్వే కాంట్రాక్టర్ కూలి పని చేయటానికి మధ్యప్రదేశ్ రాష్ట్రము భార్వని జిల్లా బాల్ఖడ్ ఘాటి గ్రామ నివాసి అయిన రాహుల్ 23 సంవత్సరాలు రైల్వే కాంట్రాక్టు కూలీ పనిచేయడానికి తన అమ్మ సూలిబాయి తో పాటు గ్రామస్తులతో కలిసి వచ్చినాడు రైల్వేస్టేషన్ ప్రక్కన గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు రాత్రి అమ్మ వద్ద నుండి 500 రూపాయలు తీసుకొని బయటికి వెళ్లి తిరిగి రాలేదు అప్పుడు అప్పుడు మద్యం త్రాగినపుడు ప్లాటుఫారం పై పడుకుంటాడని చెప్పినారు బహుశా మద్యం మత్తులో ప్లాటుఫారం వైపు వెళ్లి ఏదో రైలు బండికి తగలడంతో తల పగిలి చనిపోయినాడు అని మృతిని తల్లి సూలిబాయి చెప్పినది. శవాన్ని పెద్దపల్లి ప్రభుత్వ హిస్పిటల్ కీ తరలించి శవాపరీక్ష జరిపించి అంత్య క్రియల కొరకు వారి స్వగ్రామం తీసుక వెళ్ళుటకు శవాన్ని మృతిని తల్లికి అప్పగించినట్లు ఇట్టి కేసు ను రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి.తిరుపతి పరిశోద చేస్తున్నట్లు తెలిపారు

# కోరుట్ల గడి బురుజుల భూముల కబ్జాలపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

## ప్రజావాణిలో వీఎల్టిలను రద్దు చేయాలని కోరిన అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడి బురుజులు, వాటి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ కంఠం, ఆబాదీ భూములపై అక్రమ కబ్జా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గడి బురుజుల పరిరక్షణ సమితి, అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గడి బురుజుల చుట్టుపక్కల ఉన్న ఖాళీ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు భూ మాఫియా వ్యక్తులు నకిలీ దస్తావేజులు సృష్టించి, అనుమానాస్పద వీఎల్టీల ఆధారంగా ఆ భూములను వ్యక్తిగత ఆస్తులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.



గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా తమరు వాటిని రద్దు చేయాలని కోరగా జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ కోరుట్ల కమీషనర్ ను పిలిచి ఏమైనా ఆనాలోచనలు జరిగినట్లయితే వేంటనే రద్దు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్, చింత భూమేశ్వర్, ఎండి ముజీబుర్ రెహమాన్ లు మాట్లాడుతూ ఇంకా ఈ భూములను ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు, వివిధ పార్టీల నాయకులు కోరుట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గడి బురుజులు పట్టణ చరిత్రకు ప్రతీకలని, అవి కబ్జాకు గురైతే భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉందని ఇది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గడి బురుజుల ప్రాంతాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించేలా కూరగాయల మార్కెట్, పార్కు ఏర్పాటు, గడి బురుజులలో ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని, కోనేరును పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .అలా కానీ పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.




## ఘనంగా బిజెపి స్థాపన దినోత్సవ వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం లోని బీజేపీ కార్యాలయంలో పార్టీ స్థాపన దినోత్సవం వేడుకల సందర్భంగా మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ జెండాను ఎగురావేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ వేసిన పునాదులపై దీనదాయల్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావానికి ప్రతిరూపంగా 47 వ సంవత్సరంలోకి అడిగిడిన పార్టీ ముందుముందు దేశానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి దశరథరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ ఎన్. రెడ్డి, ప్రధానకార్యదర్శి గోస్కి మధు, మాజీ ఎంపీటీసీ మ్యాకెల రాజు, సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, వడ్లగట్ట గణేష్, శ్రీగాదె రత్నాకరచారి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 47వ స్థాపన దినోత్సవం

భీమారం, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నాగం శివకుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించి, భారత మాతా చిత్రపటానికి, పార్టీ వ్యవస్థాపకులకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ 6న చిన్న మొక్కగా ప్రారంభమైన బీజేపీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదగడం వెనుక లక్షలాది కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని కొనియాడారు. కేవలం ఇద్దరు ఎంపీలతో మొదలైన ప్రయాణం, అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో పునాదులు వేసుకుని, నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తిరుగులేని శక్తిగా అవతరించిందని గుర్తుచేశారు. ఖిసబ్కా సాథ్ - సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్ఖి మంత్రంతో దేశంలోని ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. దేశ సేవే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నడుం బిగించాలని, బూత్ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ సీనియర్ నాయకులు ముంజ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాచకొండ వేణు, బూత్ అధ్యక్షులు బద్దం జలపతి రెడ్డి, పల్లి భీమయ్య, రాజిరెడ్డి, పవన్ రెడ్డి, గంగారం, మల్లేష్, సాగర్, మధు, మహిపాల్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపీ బలోపేతానికి చెన్నమనేని సత్యారావ్ అడుగులు



భీమారం, ప్రభాతవార్త:

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి జరిగిన మర్యాదపూర్వక సమావేశం భీమారం, మేడిపల్లి మండలాలలో రాజకీయంగా ప్రాధాన్య తను సంతరించుకుంది. ఇటీవల బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన చెన్నమనేని సత్యారావ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావును స్థానిక కలిశారు. గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లను వెంట తీసుకెళ్లడం, పార్టీ నిర్మాణాన్ని కేవలం పైస్థాయిలోనే కాకుండా, పునాది స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు, ఇది భవిష్యత్‌లో బీజేపీ గ్రామీణ ప్రాంతాల్లో తన ప్రభావాన్ని పెంచుకునే వ్యూహంగా ముందుకు సాగుతున్నారు. భీమారం, మేడిపల్లి మండలంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ స్థితిగతులు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశం దిశానిర్దేశం ఇచ్చే అవకాశముందని బిజెపి నాయకులు తెలుపుతున్నారు. నాయకులు ఏనుగుల లచ్చయ్య, దుంపల మనోజ్ రెడ్డి, కోటగిరి లింగం, జంగా మధుకర్, దుంపెట తిరుపతి రాజ్, కార్కూరి సత్యపాల్, భూమల్ల ధనుష్, అకునూరి శ్రీను, నాంపల్లి రాజు, వన్నెల శివానందం, అల్లాడి చిరంజీవి, బొడ్డు బక్కన్న, హనుమండ్ల పృథ్వీ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటికి 46 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కోరుట్లలోని శ్రీ వెంకటేశ్వర మందిరం దగ్గర బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్ రావు, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, అల్లాడి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ లు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయల సిద్ధాంతాల స్ఫూర్తితో, ఏకాత్మ మానవతావాదం, అత్యోదయ సిద్ధాంతంతో, దేశాభివృద్ధికి శ్రమిస్తూ, భారతీయ జనతా పార్టీ 1980లో రెండు సీట్లతో మొదలై నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా ఆవిర్భవించింది అని, భారతీయ జనతా పార్టీకి 14 కోట్ల పైచిలుక కార్యకర్తలు కలిగిన పార్టీ బిజెపి అని తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, కౌన్సిలర్ తిరుమల వాసు, గుగులోతు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, సీనియర్ నాయకులు సుదవెని మహేష్, ఎంబెరి నాగ భూషణం, గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్, చిరుమల్ల ధనుంజయ్, మ్యాకాల గణేష్, చెట్పెల్లి ఓం ప్రకాష్, తులసి కృష్ణ, మచ్చుశేఖర్, బెక్కంఅశోక్, బాలాజీ రావు, రాచమడుగు శ్రీనివాస్ రావు, గిన్నెల అశోక్, తాళ్లపెల్లి శ్రీనివాస్, చిట్యాల రాజేందర్, ఒల్లజి నగేష్, రాదారపు సత్యనారాయణ, మైధం సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సొరుపాక రమేష్, యువమోర్చా అధ్యక్షులు కలాల సాయి చంద్, ధమ్మా సంతోష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లల నారాయణ రెడ్డి, మామిడి మల్లేష్ రెడ్డి, బాల్కె ప్రేమ్ సాగర్, కైరంకొండ రాజా గంగారాం, నల్ల రాజుకుమర్, గోదా శ్రీకాంత్, బీజేపీ బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దివస్

కథలాపూర్ ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దివస్ పురస్కరించుకొని సోమవారం కథలాపూర్ మండల పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన పార్టీ స్థాపకులకు, మహానేతలకు ఘన నివాళులు అర్పిస్తూ, పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీ మరింత బలపడాలని ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడినప్పటి నుండి సాధారణ కార్యకర్తల శక్తితో ఎదుగుతూ, దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించింది. ప్రారంభ దశలో కేవలం 2 ఎంపీ స్థానాలతో మాత్రమే ప్రస్థానం ప్రారంభించిన పార్టీ, క్రమంగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ తన బలం పెంచుకుందన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఉత్సాహభరితంగా స్థాపన దివస్ వేడుకలను నిర్వహించారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల సేవలో ముందుండాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మండల నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన క్యాతం లక్ష్మి కి రూ.60వేలు, బొంగోని లక్ష్మి కి రూ. 27వేల 5వందల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నరసయ్య, మాజీ ఎంపిటిసి దాసరి శంకర్, కుంట నారాయణ, యూత్ సభ్యులు మార్గం నవీన్, మధు,చందు, రాజేందర్ దేవగౌడ్ పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నుండి 5 రోజుల పాటు కోరుట్ల నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు (2వ బ్యాచ్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లకు పంచాయతీరాజ్ చట్టం, గ్రామ పంచాయతీకి సంబంధించిన పరిపాలన పాత్ర, బాధ్యతలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ , ఎంపీవో రాజశేఖర్ , టిఓటి లు అపర్ణ, పూజిత , వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**మ్యాంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కోటపల్లి, మల్లంపేట, వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా అధికారులు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేలా వివరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షి ంచాలని, నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా అందిస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని



తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలలో వరి వంగడాలను తయారు చేయడానికి పాటించే పద్ధతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవనం, గ్రామంలో కంపోస్ట్ షెడ్ లో తయారు అవుతున్న ఎరువును పరిశీలించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీరాజ్ ఎ. ఈ. ప్రదీప్, గృహ నిర్మాణ శాఖ ఎ. ఈ. కార్తీక్, పంచాయితీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గంలో బీజేపీ అవిర్భావ దినోత్సవం

### జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమం

### కార్యకర్తలకు అభినందనలు తెలిపిన నాయకులు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

రామగుండం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సోమారపు లావణ్య అరుణ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే పార్టీ లక్ష ్యమని, అందరికీ అభివృద్ధి అనే సిద్ధాంతంతో పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు ప్రత్యక్షంగా, పరోక్షంగా చేస్తున్న కృషిని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచస్థాయిలో



గుర్తింపు పొందిందని, ప్రజలు సురక్షితంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చల్లా శోభ, పెద్దపల్లి రవీంద్ర, రాజేష్ శర్మ, అమరేశ్వర్ రావు, పాశం రాజు, చుక్కల రాములు, మహావాది రామన్న, కాసిపేట శివాజీ, చంద్రశేఖర్, నవీన్, సునీల్, కుమారస్వామి, బూడిద రమేష్, సాగర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ గ్రామాలతో పాటు బిజెపి జెండా ఎగరవేసినారు పోత్కపల్లి గ్రామంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ,కమిటీ జిల్లా కో కన్వీనర్ శనిగరపు రమేష్ పార్టీ జెండా ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 06 1980 లో భారతీయ జనతా పార్టీని స్థాపించిన మహనీయులు నేటికి 47 వసంతంలోకి అడుగుపెట్టిందని బీజేపీ పార్టీ ప్రపంచంలో నే 14 కోట్లకు పై బడి కార్యకర్తలు ఉన్నపార్టీ బీజేపీ ఇది కుటుంబ పార్టీకాదు చిన్న స్థాయి కార్యకర్తనయినా ఉన్నత స్థాయికి చేర్చే పార్టీ బీజేపీ దేశంలో వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చిన ఒక చాయ్ వాలా ఈ రోజు దేశ ప్రధానమంత్రి గా ప్రపంచాన్ని శాశించే స్థాయిలో ఉన్న మన ప్రియతమ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మారుమూల గ్రామ ఆదివాసీ అయిన ద్రౌపది ముర్మ్ ను దేశ ప్రథమ పౌరురాలు ను చేసింది బీజేపీ గతంలో ఒక మైనారిటీ వ్యక్తి అయిన అబ్దుల్ కలామ్ ను మరియు దళిత ముద్దుబిడ్డ రాంనాద్ కొవింద్ ను రాష్ట్రపతులను చేసింది బీజేపీ పార్టీ మిగితా పార్టీల మాదిరి కుటుంబ పార్టీ కాదు దేశంలోని కొన్ని పార్టీలు కాంగ్రెస్ కు నెహ్రూ తర్వాత ఇందిరా తర్వాత రాజీవ్



గాంధీ తర్వాత సోనియాగాంధీ ఆ తర్వాత రాహుల్ ఇలా కుటుంబాల రాజ్యం ఏలేటివి తెలంగాణ కేసీఆర్ కేటీఆర్ కవిత హరీష్ రావు సంతోష్ రావు ఇలా కుటుంబాలకు చెందిన పార్టీలే ఒక్క బీజేపీ మాత్రమే కార్యకర్తల నిర్ణయాలపై సిద్ధాంతం పై నడిచే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో రూపురెడ్డి ఆదిరెడ్డి భూషనవేని సత్యనారాయణ శనిగరపు రవీందర్ సిరిసెటి వీరాస్వామి నల్లగోని మదునయ్య శనిగరపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి శ్రీకారం

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం వెంకట్రావు పల్లి లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంపుదల కోసం ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ పాలకవర్గం నడుం బిగించారు.గ్రామ సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి,వార్డు సభ్యులు,ఉపాధ్యాయులతో కలిసి బడి వయసు కలిగిన విద్యార్థుల ఇంటింటికి ప్రచారము ప్రారంభించారు.మన గ్రామంలోని మనబడిని,మనం బాధ్యతగా ఉపయోగించుకుందామని తల్లిదండ్రులకు వివరించారు.ప్రభుత్వం



ఉచిత విద్యలో భాగంగా పాఠశాల యూని ఫామ్ లు,పాఠ్య పుస్తకాలు, నోటు బుక్సులు పంపిణీ చేస్తుందని తెలిపారు. మధ్యాహ్న భోజన సదుపాయంతో పాటు నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రాజ్,ఉప సర్పంచ్ రవి,వార్డు సభ్యులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సందరెల్లిలో హ్యాండ్ బోరు మరమ్మతులు

**ముత్తారం, ప్రభాతవార్త:** సందరెల్లిలో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా హ్యాండ్ బోరుకు మరమ్మతులు చేయించినట్లు ఖమ్మంపల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య తెలిపారు. సోమవారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ సందరెల్లిలో గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ బోరును గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో గ్రామస్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయుతనదించిన రామాజీపేట గ్రామ ప్రజలు

**రాయికల్ ప్రభాతవార్త:**



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పల్లికొండ లత నరేందర్ ల కూతురు వైశాలి యువతి వివాహానికి చేయుతగా ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో సోమవారం వివాహ సమయానికి గ్రామంలోని సేవా భావం ఉన్న ప్రజలు గ్రామ వాట్స్ అప్ గ్రూప్ లో తెలుపగానే తమవంతుగా వారికి తోచినంత ఆర్థిక సాయం చేయగా మొత్తం 18516 రూపాయలు జమ చేసిన రూపాయలు సోమవారం రోజు వివాహ సమయానికి వారి కుటుంబ సమక్షంలో యువతికి అందించడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని కొందరు యువకులు ఒక గ్రూప్ యుండి వారు కూడా వైశాలి వివాహానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు . ఇందుకు యువతి వైశాలి, తల్లిదండ్రులు మాట్లాడుతూ నా కుటుంబ పరిస్థితులను చూసి నాకు సహాయం చేయాలని గొప్ప మనసుతో సహాయం చేసినటువంటి నా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో తమవంతుగా సహాయం చేసిన సేవా భావం ఉన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమాజ పరివర్తన సైన్యాధిపతి హరి అశోక్ కుమార్

### జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కృష్ణారెడ్డి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులుగా నిరాధరణకు గురైన వృద్ధులకు సేవలంది స్తున్న హరి అశోక్ కుమార్ సమాజ పరివర్తన సైన్యా ధిపతిగా తన సంఘాల ప్రతినిధులతో పలు సామాజిక సేవలందిస్తున్నారని జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కే. కృష్ణా రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం సమావేశ మందిరంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 22 మంది పేదలకు గొడుగులు, పాద రక్షలు హరి అశోక్ కుమార్ అందజేశారు. ఇటీవల రిటైరయిన పెన్షనర్లను సన్మానించారు. అనంతరం రిటైర్డ్ జిల్లా రెవిన్యూ అధికారి అయిలయ్య, రిటైర్డ్ జిల్లా సంక్షేమ అధికారిణి అరిగెల విజయలక్ష్మి, రిటైర్డ్ జిల్లా కోపరేటివ్ అధికారి బొల్లం విజయ్, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావులు మాట్లాడుతూ విద్యార్థి దశలో 1969 లో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేతగా, ఉద్యోగం లో రెవిన్యూ, టీఎన్ జివో సంఘాల నేతగా, టీ బీసీ జేప సీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలంద్నిచాడని, పొగాకు వ్యసనం మానుకునేలా సదస్సులు, ప్రచారం నిర్వహిస్తు రిసోర్స్ సెంటర్ ఫర్ టుబాకో సంస్థ చే టు బాకో కంట్రోల్ హీరో పురస్కారాన్ని అందుకున్నారని కొనియాడారు. హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జీవితాంతం వరకు సమాజ సేవలు చేస్తూనే ఉంటానన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు,డాక్టర్లకు, న్యాయ వాదులకు, జర్నలిస్టులకు, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్లకు, వివిధ పార్టీల సంఘాల ప్రతినిధులకు హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కొయ్యడ సత్యనారాయణ వివిధ సంఘాల నాయకులు న్యాయ వాదులు పుప్పాల సత్యనారాయణ, పాదం తిరుపతి,డాక్టర్ ఆకుల నాగరాజు,ఎం. డి. యాకూబ్,వజీర్,పబ్బా శివానందం, వెంకటేశ్వర్ రావు,బత్తుల శంకర్,రాజ్ గోపాల్ చారి,నారాయణ, జగదీశ్వర్ రావు, కొమురయ్య, జంగిలి రామానందం, కండ్లె గంగాదర్, దుబ్బేశం, సింగం గంగాదర్,కరుణ, గంగమ్ జలజ, బక్కశెట్టి లక్ష్మి, రాధ,న్యూట్రిషియన్ పవిత్ర,అడప గంగారా మ్, ఉప్పు గళ్ళ మురళి, బాలయ్య, గంగ రెడ్డి, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బల్, కొక్కుల అంజనేయులు,సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, బీసీ జేప సీ, టీ ఎన్ జివో, టీ రెవిన్యూ, మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్

ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పరిశీలించారు. ఉపాధి హామీ పథకంతో గ్రామ అభివృద్ధి మరియు కూలీలకు ఉపాధి తో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పనుల్లో పారదర్శకత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఎలాంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగాఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లును ఆమె పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య, పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వం

### బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు రమేష్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మాజీ ఎమ్మెల్యే దాము ఇంటి వద్ద భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వ హించారు. పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ మాట్లాడుతూ ఏకాత్మ మానవవాద సైద్ధాంతిక పునాదుల మీద ఏర్పడి దేశ నిర్మాణం లో సమస్యల పరిష్కారనికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. అప్పుడు 3 ఎంపీ స్థానాలతోని మొదలైన ప్రస్థానం 300 పైచిలుకు ఎంపీలతో ఏర్పడి ఈరోజు 19 రాష్ట్రాలలో అధికారం లో ఉండి అప్పుడు కేంద్రంలో ప్రధానమంత్రిగా వాజ్పేయి ప్రభుత్వం ఏర్పాటు చేసి అభివృద్ధి బాటలో నడిపించడం జరిగిందన్నారు. 2014 నుండి ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికీ మూడు పర్యాయాలు అధికారంలో ఉంటూ ప్రభుత్వాన్ని ముందుకు సాగిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ ని అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుడుకల రఘు, ఉపాధ్యక్షులు జెట్టి రూపేష్, మద్దెల లావణ్య, తొగిటి రమేష్, సుంకే అశోక్, నాయకులు అరిసె మురళి, ధర్మపురి వేణు, పుడుకారం కిషోర్ రెడ్డి, కొల్లపు శ్రీనివాస్, మిట్టపల్లి కృష్ణమూర్తి, జగన్, పట్టణ కార్యదర్శులు అరిగేల రాకేష్, కోయల్ కార్ లింగేశ్వర్, మాదస్తు శ్రీనివాస్ కోశాధికారీ తల్లోజు భాస్కర్, నూనెక్రాంతి కిరణ్, ఎదులాపురం కుమార్, బీజేవైఎం నాయకులు బొడ్ల నరేష్, కలిగోట శ్రీకాంత్, గోపవేని రమేష్ యాదవ్, గుండవేని శేఖర్, అరిగేలా అజయ్, నాయకులు సంకు ప్రసాద్, కటకం వేణు, గుంటుక, హనుమాన్లు, శ్రీనివాస్, రాజయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## అందత్వ నివారణపై విద్యార్థులకు అవగాహన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలం గోదురు గ్రామ ఉన్నత పాఠశాలలో సోమవారం మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ అందత్వ నివారణ దినోత్సవం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. లయన్స్ క్యాస్టు బుక్స్ ఎంఈఓ బండారి మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, సర్పంచ్ బండి రాజేష్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి మంచి కార్యక్రమం చేయడం వల్ల విద్యార్థులకు అవగాహన కలుగుతుందని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు మాట్లాడుతూ లయన్ క్యాస్టు బుక్స్ ద్వారా పిల్లలకు విద్యార్థి దశ నుంచి ఎదిగే దశ వరకు జరిగే మార్పులు, తల్లిదండ్రుల పట్ల గౌరవం, పెద్దల పట్ల మర్యాద అలాగే మంచి స్నేహం గురించి, కుటుంబ సభ్యులతో ఎలా ఉండాలో అవగాహన చేసుకునే విధంగా ఉండే బుక్కుల గురించి వివరించారు. అనంతరం 200 మంది విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, సర్పంచ్ బండి రాజేష్, ఎంఈఓ బండారి మధు, తుల రాజేందర్, ఆల్ రౌండర్ గంగాధర్, ఉపాధ్యాయులు రాజన్న, తిరుపతి నాయక్, శివ, కళ్యాణ్, డాకూరి రవి, శంకర్, లింగన్న, రామ్ జయకర్, సునీత, కవిత, శ్రీదేవి, సరితలు పాల్గొన్నారు.

## బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



కేంద్ర రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సోమవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరించి భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదం , నేషనల్ ఫస్ట్ , జాతి సమైక్యత, విలువలతో కూడిన రాజకీయం , అంత్యోదయ పథకం వంటి సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6వ తేదీన దేశసేవకై పురుడు పోసుకున్న భారతీయ జనతా పార్టీ నేటికీ46 వసంతాలు పూర్తి చేసుకుని 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలకు ఇల్లందకుంట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్, అబ్బీడి తిరుపతి రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, రేణుకుంట్ల కుమార్, రామంచ సంపత్, ఉప్పు దుర్గయ్య, గురుకుంట్ల సంజీవ్, సోమిడి సురేందర్, చీపతి శ్రీకాంత్, కోడం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్ మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కమలాపూర్, ఉప్పల్, భీంపల్లి, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశం కోసం, సనాతన ధర్మం కోసం మాత్రమే పుట్టిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని, అంత్యోదయ సిద్ధాంతం ద్వారా ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు అందజేయాలని ఆకాంక్షతో నెలకొల్పిన పార్టీ అని తెలిపారు. పార్టీ కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా ధారపోసారని, ఎంతోమంది మావోయిస్టుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికి వారి శరీర భాగాల్లో తూటాలను మోస్తూ బతుకుతున్నారని, వారి త్యాగం ఫలితమే నేడు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో మూడవసారి అధికారంలోకి రావడానికి నరేంద్ర మోడీ కృషితో పాటు సగటు కార్యకర్త కృషి కీలకమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి సుభిక్షమైనటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పరచడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుందని చెప్తూ, ఈ సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్తకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, తోట సురేష్, బండి కళాధర్, బుర్ర కరుణాకర్, భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, ఇనుగాల రత్నాకర్, జెట్టి సారంగపాణి, భోగి బిక్షపతి, చలికి శ్రీనివాస్, మోటం రమేష్ బాబు, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, జెర్రిపోతుల రాజేందర్, బండి సంపత్, అకినపల్లి రవీందర్ గుర్రం సురేష్ పుస్కూరి రాంబాబు రావుల ఆకాష్, పెసరబోయిన విజయకుమార్, మార్గం చైతన్య, జై. లక్ష్మణ్, నరిగే ఓదెలు పాల్గొన్నారు.




మెట్‌పల్లి వార్త



## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి

### ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

### బిజెపి మండల అధ్యక్షులు రాజుపాల్ రెడ్డి.



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా, 14 కోట్ల సభ్యులతో భారతీయ జనతాపార్టీ కొనసాగుతుందని బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని సోమవారం బిజెపి జెండాను బిజెపి నాయకులు ఎగురవేశారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ. .డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతావాదం, జాతీయవాదం, సాంస్క ృతిక, జాతీయ వాదం, అంత్యోదయ సిద్ధాంతాలతో ఆనాటి నుంచి ఈనాటి వరకు భారతీయ జనతా పార్టీ దేశం మొదట, తర్వాత పార్టీ, వ్యక్తిగతం చివరన అనే విధానంతో నడుస్తుందని పేర్కొన్నారు. బిజెపి 46 సంవత్సరాల పార్టీ ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా 14 కోట్లమంది కార్యకర్తలతో బిజెపి ఆవిర్భవించిందని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో 19 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతూ..2014 నుండి ఇప్పటివరకు వరుసగా మూడు పర్యాయాలు కేంద్రంలో అధికారాన్ని చేపట్టి, సబ్కా సాత్, సబ్ కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ అనే పిలుపుతో ముందుకు సాగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు భోగ గంగాధర్, కోట్టాల శ్రీనివాస్, లక్మ చిన్నయ్య, నేరెళ్ల జలపతి, గడ్డ మహేష్, గోపిడి రాజుపాల్, లక్మ చిన్న చిన్నయ్య, తదితరులు, పాల్గొన్నారు

## మహిళలకు ఆరోగ్య ప్రదాయాని హెచ్ పి వి వ్యాక్సిన్

### జగ్గాసాగర్ పీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం.

### జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నరేంద్ర.

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మహిళలు, 14సంవత్సరాల పైబడిన బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి)వ్యాక్సిన్ గర్భాషాయ క్యాన్సర్ నివారణకు ఆరోగ్య ప్రదాయాని అని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ నరేంద్ర అన్నారు. మండలంలోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి తాటిపర్తి శివాని, ఎలాల అంజిత్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య తో కలిసి హెచ్ పి వి వ్యాక్సిన్ ను సోమవారం



ప్రారంభించారు. ఈసందర్భగా జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. నరేంద్ర, మెడికల్ ఆఫీసర్ డా. తాటిపర్తి శివాని లు మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక మైనదని పేర్కొన్నారు. ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని, గ్రామ ప్రజలు తమ కుమార్తెలకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు ముందుకు రావాలని వారు కోరారు. జగ్గాసాగర్ పీహెచ్‌సీ పరిధిలోని అర్హత కలిగిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వైద్యాధికారిని శివాని తెలిపారు. ఈ కార్యక్రమలో ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని కిష్టారావుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు.దాదాపు 20 లక్షల వ్యయమతో నిర్మించిన భవనాన్ని గ్రామ సర్పంచ్ జక్కుల మల్లవ్వ తిరుపతి తో కలిసి ఎమ్మెల్యే ఆరంభించారు.ప్రజల సౌఖర్యం కోసం నూతన పంచాయతీ భవన నిర్మాణం అనతి కాలములో పూర్తి చేయడం జరిగిందన్నారు.అయితే కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానికులు పలు సమస్యలను విన్నవించుకున్నారు. అంతే కాకుండా గతములో పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్ ముస్కు మల్లయ్య ఎమ్మెల్యే ను, మాజీ ఎంపిపి రమణా రెడ్డిని కోరారు.చేసిన పనులకు దాదాపు 16 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి



రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ ఎంపిపి ఆదేశాల ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు సర్పంచ్ మనుమడు నరేష్ ఆరోపించారు.ఇప్పటికైన బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని మాజీ సర్పంచ్ మల్లయ్య కోరారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ రాజయ్య,కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు ముస్కు సుధాకర్,నరేష్,అరవింద్,సంధ్య,రాజేశ్వరి,గ్రామస్తులు ఉన్నారు.

## సెస్ ను ఎంపీడీసీఎల్ లో కలపాలన్నది బిఆర్ఎస్ ఆలోచనే

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

సహకార విద్యుత్ సంస్థలను రద్దుచేసి ఎంపీడీఎస్ఎల్ లో కలపాలన్న ఆలోచన బిఆర్ఎస్ పార్టీదేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ఆలోచించారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థను నాడు టిఆర్ఎస్ లో ఉన్న పాలకులు ఏ విధంగా వినియోగదారులు రైతులను నట్టేట ముంచి వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి సెస్ సంస్థను తమ ఏటీఎం కార్డులా ఉపయోగించుకున్నారని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు నాటి ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సెస్ లో అవినీతి ఉందని 2016 లో శ్రీ రంగారావు కమిటీని వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సహకార విద్యుత్ సంస్థలు రద్దుచేసి కచ్చితంగా ఎంపీడీసీఎల్ కలపాల్సిన అవసరం ఉందని కేటీఆర్ చెప్పింది నిజం కాదా అన్నారు. అధికారంలో ఉండగా ఒక ధోరణి, ప్రతిపక్షంలోకి వచ్చాక మరొక ధోరణి అవలంబించడం సరికాదన్నారు. సెస్ సంస్థ లో అవినీతి జరిగిందని తెలుసుకొని అప్పటి అధికారంలో ఉన్న మీరు విద్యుత్ సంస్థను ప్రభుత్వంలో కలపాలని చెప్పి, నేడు అదే మీరు సెస్ ను కాపాడుకోవాలని అందరిని రెచ్చగొట్టే విధంగా



మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఐదు సంవత్సరాలలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సంస్థను అధోగతి పాలు చేస్తే, నష్టాల్లో ఉన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎంటీపీసీఎల్ లో కల్పిన కేవలం నాలుగు రోజులలో 200 కనెక్షన్లు ఇచ్చిన విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చావక బారు విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, ఎయంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపెల్లి,బిసి సెల్ మండల నాయకులు గుర్రం రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, యస్సి సెల్ మండల నాయకులు పంతం సురేష్, సీనియర్ నాయకులు పెద్ద వేని మల్లయ్య, నల్ల రాజ్ కుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన నాణ్యమైన విద్యుత్ కు సబ్ స్టేషన్ ఏర్పాటు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

విద్యుత్ సరఫరాను మరింత మెరుగు పరచడంలో భాగంగా ప్రతిపాదిత నూతన సబ్‌స్టేషన్ స్థలాలను సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ సబ్‌స్టేషన్ స్థల పరిశీలనను సోమవారం ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ మోహన్ రావు పరిశీలించారు. సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బిక్షపతి , డివిజనల్ ఇంజనీర్ సిరిసిల్ల అంజయ్య తో కలిసి స్థలాలను సందర్శించి సబ్ స్టేషన్ ఏర్పాటుకు అనుకూలత భూసౌకర్యాలు, సాంకేతిక అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రాజెక్ట్ మోహన్ రావు మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కొత్త సబ్‌స్టేషన్ లు ఎంతో గానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్యలు తగ్గి సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.మండల కేంద్రములో లబ్ధిదారులకు సోమవారం ముఖ్యమంత్రి సాయనిధి,కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను అందించారు.ముఖ్యంగా ప్రజలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.అనంతరం మొక్క జొన్న, వొడ్డు తిరుగుడు పంట కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఆరంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫారూక్, ఎంపిడివో శశికళ, మాజీ ఎంపిపిలు రమణా రెడ్డి,ఐలయ్య, నాయకులు భాస్కర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,ప్రసాద్ ఆయా గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 25వ తేదీ న నిర్వహించనున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ వాల్ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు, సెస్ డైరెక్టర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ రామలింగేశ్వర పున ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన జీవన్ రెడ్డిని శాలువాతో సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు



## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

**ముస్తాబాద్ ప్రభాతవార్త**



:మండలములోని చికోఢ్ గ్రామములో ఇందిరమ్మ ఇళ్లకు గ్రామసర్పంచ్ బొమ్మె న ఆంజనేయులు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పూర్తి అయినా 98 ఇందిరమ్మ ఇండ్లకు రోజు వారీగా గృహ ప్రవేశాలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ అస రంజిత్,కొండల్ రెడ్డి,హౌసింగ్ ఏఈ మనీష్,కార్యదర్శి బాలకిషన్,ఉచిడి బాల్ రెడ్డి, శీలప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగేశ్వర పున ప్రతిష్ట మహోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర పున ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోత్సవాలతో ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. యంత్ర ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట మహా పూర్ణహుతి హోమము నవగ్రహ తదితర పూజలు నిర్వహించారు. నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి పునర్ ప్రతిష్ట, శ్రీ సీతారాములు, వెంకటేశ్వర, ఆంజనేయ, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్ పల్లి వినోద్ కుమార్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటీ నర్సింగరావు, కృష్ణారెడ్డి, లక్ష్మణ్ రావు, నాగరాజు, స్థానిక సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల లతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతిష్ట మహోత్సవం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినో త్సవ వేడుకలు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఎంతో విశిష్టమైన రోజని దేశ సేవ, జాతీయత, అభివృద్ధి అనే మహత్తర లక్ష్యాలతో స్థాపించబడిన ఈ పార్టీ, కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతీకగా నిలిచిందని అన్నారు. బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, దేశాభివృద్ధికి అంకితమైన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 'అంత్యోదయ' సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, మండల పదాధికారులు విగ్నేష్ గౌడ్, నరసింహులు, ఎల్లెందర్, సర్పంచ్ లు పొన్నాల మహేష్, బండ సుకన్య, నాయకులు పత్తి స్వామి రాజ్, గంట అశోక్, డాక్టర్ సత్యనారాయణ, కృష్ణ కాంత్ యాదవ్, రవీందర్ నాయక్, దేవేందర్ యాదవ్, మల్లేష్ గౌడ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు



# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన**

**జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ బి.రాజ గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అర్జీలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో




ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 123 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్‌పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సరైన ఆహారం సరైన మోతాదులో తీసుకోవాలి

**-జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సరియైన ఆహారం సరియైన మోతాదులో తీసుకుంటేనే ఆరోగ్యకరంగా ఉంటారని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం నిర్వహించు చున్న ఫుడ్ సేఫ్టీ డే ను పురస్కరించుకొని ఈట్ రైట్ ( సరైన ఆహారం) అవగాహన వాక్ థాన్ కార్యక్రమం ను జగిత్యాల స్టేడియం మైదానం నుండి తహసిలు చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం ను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డా " ఆర్.అనూష ప్రారంభించారు... ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించు చున్నాము. అందులో భాగంగా ఫుడ్ సేఫ్టీ డే, నిర్వహించుకున్నాం అని అన్నారు. అలాగే ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టల్ లలో వుండే ఫుడ్ హ్యాండ్లర్స్ కు శిక్షణ, సంబంధిత శాఖ ద్వారా హోటల్ లకు, వర్తకులు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులకు నిర్వహిస్తున్నము అని అన్నారు. సరైన ఆహారం ను , సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి అని అన్నారు. జంక్ ఫుడ్ మానెయ్యాలి, తక్కువ ఉప్పు, తక్కువ చక్కెర వాడాలి అన్నారు.ఆహారం లో ప్రతిరోజూ పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి అన్నారు. వంటల్లో అధిక ఆయిల్ వాడకం అంటే ప్రమాదం అన్నారు. బయట ఫుడ్ కంటే ఇంటి ఆహారం మంచిది. ఖరీదు అయిన పండ్లు యే తినాలి అని ఏమి లేదు, ఆ యా సీజన్ లో లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయి అన్నారు. సరియైన



ఆహారం తీసుకోవడం, రోజు 30 నిమి షములు కనీస వ్యాయామం లేదా నడవడం చాలా మంచిది దీని వలన అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, ఊబకా యం, పోషకాహార లోపం, రక్త హీనత ల నుండి కాపాడు కోవచ్చు అని అన్నారు. అదేవిధంగా సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ టీచర్ లతో ఫుడ్ సేఫ్టీ డే కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఉపయోగించే నిత్యావసర వస్తువుల ప్రాధాన్యత, పోషకాల విలువలు, నాణ్యత లోపాలు ఉన్న నిత్యావసర వస్తువులను గుర్తించే అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ బి. రాజ గౌడ్, జిల్లా వైద్య శాఖ అధికారి సుజాత, మెప్మా ఏఓ శ్రీనివాస్ , పి ఓ ఎన్ సీ డీ రాజేందర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ఆహార వ్యాపారస్తులు,అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ లు, వ్యాపారస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

అధికారులను ఆదేశించిన ఎస్పీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి



వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# యువత సరైన దిశలో నడిచేందుకు క్రీడలు దోహదపడతాయి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ ప్రభాతవార్త:** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే దాగి ఉందని ఆ యువత సరైన దిశలో నడిపించాలంటే క్రీడలు అత్యంత అవసరమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ధ్రువ బాక్స్ క్రికెట్,ఇండోర్ షటిల్ కోర్టును ప్రారంభించి క్రీడా పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు వెళ్లకుండా,విద్యార్థులు మొబైల్ ఫోన్లకు కు అలవాటు కాకుండా నిర్వాహకులు జీవన్ ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్,షటిల్ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాదు, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలకు పునాది వేస్తాయి" అని పేర్కొన్నారు.మైదానంలో చెమటోడ్చే యువతే జీవితంలో విజయం సాధిస్తారని క్రీడల వైపు మళ్లిన



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాదు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు.క్రీడల్లో గెలుపుఓటములు సహజమని, కానీ క్రీడాస్ఫూర్తితో పోటీ పడటమే అసలైన విజయం అని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత, యాజమాన్యం అనుమండ్ల జీవన్,మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్లు రాకేశ్, అలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు గోపి రాజారెడ్డి,మ్యాకల రమేష్,తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,ఎలిగేటి అనిల్,బాపురపు నరసయ్య,బత్తిని భూమయ్య,కట్కం కళ్యాణ్,మున్ను,భూమేష్, కడకుంట్ల నరేష్, నాగరాజు, నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్ ప్రభాతవార్త:**భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక శివాజీ చౌక్ ప్రాంగణంలో బిజెపి జెండాను ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలుగా ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన రాజకీయ పార్టీగా, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ , పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గార్ల ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండాలని కాంక్షి స్తూ అత్యుత్తమ పథకాలతో ప్రగతి బాటలో నడుస్తున్న ఏకైక పార్టీ భాజపా అని అన్నారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు భాజపా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలోనే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు కల్లేడ ధర్మపురి, పురెె శ్రీధర్ , కునారపు మానస భూమేష్ , వేముల మోనిక రాము, తోపారపు ప్రశాంతి సురేష్ , పట్టణ నాయకులు సతీష్ సామల, చంద రమేష్, కైరం సుదర్శన్,ప్రధాన కార్యదర్శి బన్న సంజీవ్,ఉపాధ్యక్షుడు కడర్ల శ్రీనివాస్, ఎళ్ళగౌడ్,అల్లె నర్సయ్య, సింగని సతీష్, ,భూత్ అధ్యక్షులు మూగల రవితేజ, పల్లికొండ భీమలింగం,దాసరి సంతోష్, ఆందె శంకర్, ఆడెపు రాజీవ్, నాయకులు పల్లికొండా నరేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక గ్రోత్ స్పెషల్ డ్రైవ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో సోమవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా గ్రోత్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్,ఉప సర్పంచ్ గంగరాజం,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ముందుగా,ఏడు నెలలు నిండిన చిన్నారులకు ప్రజా ప్రతినిధులు అన్నప్రాసన చేయించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు, గర్భిణీలకు,బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ పిల్లల్లో ఎదుగుదల లోపాలు లేకుండా చూసేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టిందని తెలిపారు. తల్లులందరూ ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకుని తమ బిడ్డలను ఆరోగ్యంగా పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శిరీష,అంగన్‌వాడీ టీచర్లు సంకోజు పద్మారాణి,జమున,శైలజ,ఆశా కార్యకర్తలు హేమలత, రేవతి,గ్రామానికి చెందిన పలువురు తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

## వెటర్నేరియన్ డైరీ 2026 ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయంలో సోమవారం వెటర్నేరియన్ డైరీ 2026 ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి డా. బి. ప్రకాష్ ఈ డైరీని ఆవిష్కరించారు.వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీజీవో జగిత్యాల కార్యదర్శి మామిడి రమేష్,కోశాధికారి జి.గణేష్, టి జి ఈ జాక్ జగిత్యాల చైర్మన్ నాగేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, పశువైద్యులకు ఈ డైరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.



# శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శించిన పారమిత విద్యార్థులు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



తరగతి గది అభ్యాసానికి, ఉన్నత స్థాయి శాస్త్రీయ పరిశోధనకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చే ప్రయత్నంలో భాగంగా, పారమిత పాఠశాలల ప్రాజెక్ట్‌బేస్డ్ లెర్నింగ్ (పి. బి. ఎల్) కార్యక్రమ విజేతలు హైదరాబాద్‌లోని సిఎస్ఐఆర్‌సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సి.సి.ఎం.బి)ని సందర్శించారు. పాఠశాల వార్షిక పి. బి. ఎల్. ప్రదర్శనలో అసాధారణమైన ఆవిష్కరణ,శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతిగా ఈ సందర్శనను ఏర్పాటు చేశారు. భారతదేశంలోని ప్రముఖ జీవ పరిశోధనా సంస్థలలో ఒకదానిలోకి అడుగుపెట్టే అరుదైన అవకాశం వారికి లభించింది. ఈ బృందానికి పి. బి. ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు నేతృత్వం వహించారు. ఆయనతో పాటు 60 మంది యువ విద్యార్థులతో కూడిన 12 పి. బి. ఎల్ విజేత బృందాలు వారి మార్గదర్శకులు కూడా ఉన్నారు. ఈ సందర్శనలో భాగంగా సిసిఎంబి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వేణుగోపాల్ తో విద్యార్థులు సంభాషించారు. అలాగే ప్రయోగశాల పర్యటనలు, శాస్త్రీయ చలనచిత్రం చూడటం, యానిమల్ హౌస్, ఫ్లై ల్యాబ్, జీబ్రా ఫిష్ సౌకర్యాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, "యువ మేధస్సులో చైతన్యం నింపడానికి"ప్రాథమిక శాస్త్రాలలో వృత్తిని ఎంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇటువంటి పర్యటనలు చాలా అవసరమని చెప్పారు. ఈ పర్యటన వారి ఆలోచనా విధానాన్ని బట్టీ పట్టడం నుండి జీవశాస్త్ర సౌందర్యం పట్ల లోతైన ప్రశంస వైపు మళ్లించిందన్నారు.విద్యార్థులు ముఖ్యంగా సైన్స్ సినిమాలు చూడటం, జంతుశాలలు, ఫ్లై ల్యాబ్‌లను సందర్శించడం పట్ల తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయవంతంగా వైజ్ఞానిక పర్యటన పూర్తి చేసుకున్న విద్యార్థులు, అధ్యాపకుల బృందాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, ప్రశాంత్ , బాలాజి, శ్రీకర్, పి. బి. ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

# రోడ్లపై ధాన్యం అరబోస్తే చట్టపరమైన చర్యలు

**-ఎస్సై దూలం పృథ్వీ ధర్ గౌడ్**

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి మండలంలో కొంతమంది రైతులు తమ పంటలను రహదారులపై ఎండబెట్టడం గమనించబడుతోంది. రహదారులపై పంటలు పోయడం వలన రాకపోకలు , రవాణకు ఆటంకం కలగడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇందులో భాగంగా బొమ్మనపల్లి నుండి రేకొండకు వెళ్లే ప్రధాన దారిలో రహదారిపై తమ పంటలను పోసిన రైతులతో ఎస్సై దూలం పృథ్వీధర్ గౌడ్ మంగళవారం రోజున మాట్లాడి, వెంటనే వాటిని అక్కడి నుండి తొలగించాలని సూచించారు. ఇట్టి విషయం పై పోలీస్ శాఖ సూచన మేరకు అందరు రైతులు తమ పంటలను నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై పోయకుండా, తగిన ప్రదేశాలలో (వ్యవసాయ భూములు లేదా ఖాళీ ప్రదేశాలు) ఎండబెట్టాలని కోరినట్లు ఎస్సై తెలిపారు. రహదారులపై పంటలు పోయడం వలన చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది. అందువల్ల ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని చిగురుమామిడి పోలీస్ శాఖ వారు కోరుతున్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి**

మానకొండూర్,ప్రభాతవార్త:

పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని మానకొండూకర్ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాల చెందిన 181 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 46,76,500/ రూపాయలు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.మానకొండూర్ మండలం లలితాపూర్ గ్రామంలో చెందిన దాడి మమతలక్ష్మణ్, వేల్పుల అయిలమ్మ, కాల్వ రమ్యసతీష్ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోన్నగా నూతన గృహప్రవేశాల కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే మండలంలోని బంజరుపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనం, వన్నారం గ్రామంలో వివో భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, సర్పంచ్ పి.శారద, తోట లతా శ్రీనివాస్, మర్రి కుమారస్వామి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, దావ్వ శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, పెంచాల కిషన్ రావు, బుర్ర శ్రీధర్ గౌడ్, దూలం దేవేంద్ర, వాల సుజిత్ రావు, కొండ్ర సురేష్, కనకం కుమార్, నాగిశెట్టి రాజయ్య ముక్కెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడాలి


**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కైలాందిని**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఓ) ప్రాజెక్ట్ డైరెక్టర్ కైలాందిని పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లిలోని రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్.ఎస్.ఈ.టి.ఐ) ఆధ్వర్యంలో గ్రామీణ మహిళల కోసం ఏర్పాటు చేసిన మగ్గం వర్క్ శిక్షణ బ్యాచ్‌ను కైలాందిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కైలాందిని మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. మగ్గం వర్క్ శిక్షణ ద్వారా మహిళలకు ఇంటి వద్ద



నుండే ఉపాధి అవకాశాలు లభిస్తాయని కైలాందిని వివరించారు. ఈ శిక్షణలో మొత్తం 35 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రమణ పాల్గొన్నారు. ఆరఎసఈటిఐ పెద్దపల్లి డైరెక్టర్ పరిషా రాకేష్ మాట్లాడుతూ ఈ శిక్షణలో మగ్గం వర్క్‌తో పాటు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈడిపి) క్లాసులు కూడా నిర్వహిస్తామని వెల్లడించారు. మహిళలు సొంతంగా ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన పూర్తి మార్గదర్శకత్వం అందిస్తామని పరిషా రాకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన జేఎస్సార్

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం అరకాలపల్లి గ్రామానికి చెందిన ఇందుర్తి పాల సంఘం మొదటి చైర్మెన్, మాజీ వీఆర్ఓ గాదె బాల్ రెడ్డి ఇటీవల మరణించగా వారి కుమారుడైన గాదె రఘునాథ రెడ్డి (జర్నలిస్టు) కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే సురేందర్ రెడ్డి (జే ఎస్సా ర్) మంగళవారం రోజున వారి స్వగృహం లో కలిసి పరామర్శించారు.బాల్ రెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేసి వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. వారి వెంట కంతాల శ్రీనివాస్ రెడ్డి, అప్పాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా వాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవెన్యూ), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 233 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## సిపి చిత్రపటానికి విద్యార్థుల పాలాభిషేకం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



శాతవాహన యూనివర్సిటీలో అర్బన్ నక్సల్స్ లేరని ప్రకటించి విద్యార్థులో నెలకొన్న భయాందోళనలు తొలగించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం చిత్రపటానికి యూనివర్సిటీ విద్యార్థులు సోమవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో ఎలాంటి అనైతిక,చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగలేదనీ సిపి స్పష్టం చేయడంతో, కొంతమంది పనికట్టుకుని చేస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు..గత కొద్ది రోజులుగా బయట చలామణిలో ఉన్న ఆరోపణలు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేయబడ్డాయని,తప్పుడు ప్రచారాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు పోలీస్ కమిషనర్ తీసుకోవాలని విద్యార్థులు కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ మండల గొల్ల పల్లి వాస్తవ్యులు చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మాతృమూర్తి చంద్రకళమ్మ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో ఆమె చిత్రపటానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు.




# పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** అన్నదాతల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు, ప్రజా సంఘాల జేఏసి ఆధ్వర్యంలో ఈనెల 28న జిల్లా కేంద్రంలో జరిగే రైతు మహా గర్జన సభ పోస్టర్ ను సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆవిష్కరించారు. రైతుల కోసం జరిగే మహాసభకు తాను సంపూర్ణ సహకారం అందిస్తానని కౌశిక్ రెడ్డి ప్రకటించారు. అనంతరం రైతు, ప్రజా సంఘాల జేఏసి జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ఎందుకు నిర్లక్ష్యం చూపుతుంది....? అన్న దాతల, వివిధ వర్గాల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదు అని అన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే పాలకులు రైతుల సంక్షేమంపై ఇచ్చిన హామీల అమలులో ఎందుకు నిర్లక్ష్యం చేస్తోంది...? వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు ఎందుకు తగ్గాయి...? రెండు లక్షల రుణమాఫీలో అర్హులైన మిగతా 70 శాతం రుణమాఫీ ఎందుకు పూర్తి చేయడం లేదు....? కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఎక్కడ అని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను సర్కార్ ఎందుకు పూర్తి స్థాయిలో విడుదల చేయడం లేదు....? అన్ని పంటలకు రూ. 500 బోనస్ ఇస్తామని ఎందుకు కొంత మేరకు మాత్రమే ఇస్తున్నారు...? అని ఆయన ప్రశ్నించారు. నామ మాత్రంగానే ఓసి కార్పొరేషన్లు ప్రకటించిన ప్రభుత్వం వాటికి పాలక మండలి ఏర్పాటు చేయకుండా, చట్టబద్ధత కల్పించక నిధులు ఎందుకు కేటాయించలేదు...? గతంలో ఉన్న పాల ఉత్పత్తిదారులకు లీటరుకు 4 రూపాయల రాయితీ ఎందుకు నిలిపి



వేశారు...? 50 ఏళ్లు నిండిన రైతులకు నెలకు ఆరు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం ఎప్పుడని అన్నారు. రైతులను నిలువు దోపిడి చేస్తున్న ప్రైవేట్ సీడ్ కంపెనీల యాజమానుల ఆగడాలను ఎందుకు అరి కట్టడం లేదు...? ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతుల పంటలను పూర్తిగా ఎందుకు కొనుగోళ్లు చేయడం లేదు...? గ్రామీణ ప్రాంతాలలో కూలీల కొరత ఖర్చులు పెరుగుదల నేపథ్యంలో ఉపాధి హామీ పథకంతో వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మీన మేషాలు లెక్కిస్తుంది...? అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నియోజక వర్గ నాయకులు పోరెడ్డి శంతన్ రెడ్డి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, ఇనిమళ్ళ సురేందర్ రెడ్డి, పోల్సాని రామారావు, ప్రతాప తిరుమల రెడ్డి, కొలిపాక సమ్మయ్య, కౌన్సిలర్లు గందే శ్రీనివాస్, కసిరెడ్డి లావణ్య నర్సింహా రెడ్డి, ప్రతాప మంజుల కృష్ణ, నాయకులు కొండ్ర నరేష్, ముక్క రమేష్, గోవర్ధన్, అన్నాడి రవీందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల నిరాహార దీక్ష


## -- ఎమ్మెల్యే సంఘీభావం



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పరిసర ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ జేఏసి చేపట్టిన కార్యక్రమంలో సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు 24 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యంకు హాని కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రజలు వ్యతిరేకిస్తున్నందున ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని వారు అన్నారు. అనంతరం డంపింగ్ యార్డ్ రద్దు కోసం నిరాహార దీక్ష చేస్తున్న బిజెపి నాయకులకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దీక్ష శిబిరం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, కౌన్సిలర్లు పంజాల మనోజ్, కోలుగురి సుమలత, తుర్పాటి లక్ష్మి దుర్గ, బిజెపి మాజీ మండల పట్టణ అధ్యక్షులు రాముల కుమార్, గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, దామర అనురాగ్, రోహిత్, మంచికట్ల మురళి, పదారి సుమన్, చైతన్య రెడ్డి, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, పెరుమళ్ళ దేవా గౌడ్, వాసాల చిరంజీవి, భాషబోయిన శ్రీనివాస్, మోడపు వినయ్, బైరెడ్డి సంపత్ రెడ్డి, పంజాల రాజేష్, యాంసాని శశిధర్, బొరగాల సారయ్య, గోవిందుల భాస్కర్, గంట సంపత్, గొట్టె రవీందర్, క్యాస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు


**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



చదువుతో పాటు అందులో నైపుణ్యాన్ని కనబరచి, ఆవిష్కరణలలో ప్రతిభ చూపి 16 మంది కిట్స్ కళాశాల ఆణిముత్యాలు నగదు ప్రోత్సాహక బహుమతులు పొందారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్, నాలెడ్జ్ సంస్థ(టాస్క్) ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ సింహా, టాస్క్ జిల్లా మేనేజర్ గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో హెడ్ హెల్డ్ హై అనే సంస్థ, ఎస్ బ్యాంక్ సౌజన్యంతో సామాజిక ఆవిష్కరణలు సరళమైన జీవితం అనే అంశంపై సదస్సు నిర్వహించగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు కళాశాలలకు చెందిన సుమారు 400 మంది పాల్గొన్నారని, వారు వివిధ ప్రదర్శన అంశాలను ప్రదర్శించారని, అందులో 15 ఎంపికయ్యాయని, వాటిలో ఆరు ప్రదర్శన అంశాలు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్సీ విద్యార్థులవి కావడం సంతోషంగా ఉందని కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్, ఉపాధి కల్పనా శిక్షణాధికారిణి డాక్టర్ విజయలక్ష్మిలు అన్నారు. ప్రథమ బహుమతి కి ఇద్దరు, ఒక్కొక్కరికి రూ. 15 వేల చొప్పున నగదు, మిగిలిన 14 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నగదు బహుమతులను అందుకున్నారని అన్నారు. వీరికి రఘు, ప్రశాంత్ లు మార్గదర్శకులుగా వ్యవహరించారని అన్నారు. ప్రతిభ కనబరిచిన కిట్స్ ఆణిముత్యాలను కళాశాల చైర్మన్ లక్ష్మీకాంతరావు, కార్యదర్శి సతీష్ కుమార్, సిఎస్సీ విభాగాధిపతి డాక్టర్ మేజర్ రవీంద్ర బాబు, రిజిస్ట్రార్ రాజేశ్వర్ రావు లు అభినందించారు.

# డంపింగ్ యార్డు ప్రతిపాదన రద్దుకై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం నేతలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ( వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ) డంపింగ్ యార్డు నిర్మాణం రద్దుకై తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని ఈ యార్డు నిర్మాణం వల్ల వేలాది మంది ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, వ్యవసాయ పంట పొలాలతో పాటు పశుపక్షాదులు ప్రాణం కోల్పోతాయని, మానవీయకోణంలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మనోభావాలను గుర్తించి తక్షణమే డంపింగ్ యార్డు ప్రతిపాదన మానుకోవాలంటూ సోమవారం అఖిలపక్షం సంఘం నాయకులు పల్లాల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల రత్నంల ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రాకు స్వయంగా వినతి పత్రం అందజేసారు. వినతి పత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని, తక్షణమే ప్రభుత్వం దృష్టికి పర్యావరణ శాఖ దృష్టికి తీసుకెళ్తానని ఆమె అఖిల పక్ష నేతలకు హామీ ఇచ్చినట్లు ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. వరంగల్, కరీంనగర్ కార్పోరేషన్‌ల పరిధిలోని చెత్త, చెదారం, విషపు వ్యర్థ పదార్థాలను ఇక్కడికి హుజురాబాద్ ప్రాంతానికి రవాణ చేసి, ఇక్కడి డంపింగ్ యార్డులో విద్యుత్ శక్తి తయారుచేయడానికంటే వందరెట్లు ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచిఉందని తక్షణమే డంపింగ్ యార్డు ఏర్పాటు ఉపసంహరించుకోవాలని అఖిలపక్షం నాయకులు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిర్సపల్లి గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు, తక్కల్లపల్లి వెంకట్‌రావు, కొలిపాక సంపత్‌లు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని తహశీల్దార్ కు వినతి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని కోరుతూ సోమవారం డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనల్లో భాగంగా బిఆర్ఎస్ మహిళా విభాగం నేతలు నిరసన తెలిపి ప్రజల కోసం డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలన్నారు. కాగా బిఆర్ఎస్ మహిళా విభాగం నేతలు చేస్తున్న నిరసన దీక్షకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. అనంతరం హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ.... హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ వల్ల జల, వాయు, నీటి కాలుష్యం జరిగి ప్రజలకు తీవ్ర నష్టాలు ఉంటాయన్నారు. కాలుష్యం వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడతారని, సీడ్ బౌల్ గా పేరుందిన హుజురాబాద్ ప్రాంతం కాలుష్యం వల్ల పూర్తిగా నష్టపోతుందన్నారు. కేవలం ప్రజలే కాకుండా పక్షులు, ఇతర జంతువులకు సైతం వ్యాధులు సోకుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా విభాగం నేతలు ప్రభావతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై మహిళా రైతులకు అవగాహన సదస్సు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** పకృతి వ్యవసాయంలో భాగంగా శ్రీరాములపల్లి గ్రామంలో డెమో ఫార్మర్ ఇంగ్లీ పద్మనాగయ్య వ్యవసాయక్షేత్రం వద్ద సోమవారం మహిళ రైతులకు భూమి సుపోషణ, సంరక్షణ పద్ధతుల పైన బిఆర్పి ఇంచార్జ్ మురళీధర్ మహిళ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.నేలను సంరక్షించుకోవడానికి అలాగే భూమిలో జీవవైవిధ్యం పెరగడానికి నవధాన్యాలు చల్లుకోవాలని అదేవిధంగా ఘనజీవామృతం ద్రవజీవామృతం పారించుకోవాలని సూచించారు.ఎట్టిపరిస్థితుల్లో పంటవ్యర్థాలను తగలబెట్టవద్దని మహిళ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 30 మంది మహిళా రైతులు ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ మమత, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సరైన ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యం సాధ్యం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సరైన ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యం సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ డే పురస్కరించుకొని పెద్దపల్లిలో ఐటిఐ మైదానం నుండి జిల్లా ఆసుపత్రి వరకు ఈట్ రైట్ అవగాహన వాక్ థాన్ కార్యక్రమాన్ని డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ప్రారంభించారు. ఈ నెల 6 నుండి 11 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టల్ ఫుడ్ హ్యాండ్లర్లకు శిక్షణ, హోటళ్ల తనిఖీలు చేపడతామని డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జంక్ ఫుడ్ మానేయాలని, తక్కువ ఉప్పు, చక్కెర వాడాలని సూచించారు. ప్రతిరోజూ ఆహారంలో పండ్లు, కూరగాయలు ఉండాలని, అధిక ఆయిల్ వాడకం ప్రమాదకరమని హెచ్చరించారు. సీజన్ పండ్లు తీసుకోవడం, రోజుకు 30 నిమిషాల వ్యాయామం చేయడం వల్ల మధుమేహం, రక్త పోటు, క్యాన్సర్, ఊబకాయం, రక్తహీనత వంటి వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్. రాజమోళి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు బోడకుంట రామకృష్ణ, మీచాల సత్యనారాయణ, రేకులపల్లి శశాంక్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టె లక్ష్మయ్య, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ సంయుక్త, రాఘవపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఆశలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశ సేవకు భారతీయ జనతా పార్టీ అంకితం

**బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దేశ సేవకు భారతీయ జనతా పార్టీ (బిజెపి) అంకితమని బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి తెలిపారు. సోమవారంభారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండంలోని అక్బర్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలను స్థానిక నాయకులు చిలువేరు కుమార్, పరకాల మురళీ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ బిజెపి ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. దేశభక్తి, అభివృద్ధి అనే ప్రధాన సూత్రాలతో పార్టీ పనిచేస్తోందని, 1980లో స్థాపించబడిన ఈ పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని వివరించారు. ప్రధానమంత్రి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ నినాదంతో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్ల డించారు. కార్య కర్తలు గ్రామ స్థాయిలో ప్రజలకు చేరువయ్యి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్, పరకాల మురళీ, శ్రీకాంత్, పోతరవేణ అశోక్, దాసరి కుమార్, ప్రసాద్, శ్రీనివాస్ బట్టల అశోక్, సాయి, సాగర్ ముత్తు, ప్రవీణ్, శివ, బండి రాములు, చంద్రయ్య, పృథ్వీరాజ్, నల్ల మధుకర్, రమేష్, రాజ్ కుమార్, అరుణ్, శ్యామ్, రవి, ఏ. శ్రీనివాస్, పరకాల శ్రీలత, మొత్కూరి శంకర్ గౌడ్, అనీల్ గౌడ్, గౌరీ శంకర్, రోడ్డ రాకేష్ పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ రంగనాయక స్వామి వార్షిక రథోత్సవం

సుల్తానాబాద్,ప్రభాతవార్త:

నీరుకుల్లా గ్రామంలోని శ్రీ రంగనాయక స్వామి వార్షిక రథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావికంటి హారిక భూమన్న, సివిల్ కాంట్రాక్టర్, ఆలయానికి వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పెద్ద కాల్వల గ్రామ సర్పంచ్ నర్ల కనకమ్మ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతోపాటు, అంబేద్కర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ నర్ల కనకమ్మ పోల్ రాజు తమ సొంత ఖర్చులతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్ల కనకమ్మ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా వికాసానికి తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలోని నిరుపేద విద్యార్థులు పరీక్షల సమయంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ విద్యా సామగ్రిని అందజేసినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్య మైన విద్య అందుతుందని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామ యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జూలపల్లి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ పార్టీ జెండా ఎగరవేసి పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె కె శేఖర్ యాదవ్, రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిన పార్టీ రెండు ఎంపి స్థానాల నుండి ఈ రోజు 3 పర్యాయ్యాలుగా దేశంలో అధికారం నిలుపుకుంటూ అంత్యోదయ, ఎక్కాత్మా మానవాతవాదం అనే సిద్ధాంతంతో దేశ ప్రయోజనమే పరమావదిగా భావిస్తూ ముందుకు పోతున్నామని, ఈ రోజు బిజెపి పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించి అత్యంత ప్రజాదారణ పొందిన పార్టీగా నిలవడం వెనుక అనేక మంది కార్యకర్తల ప్రాణత్యాగం, కార్యకర్తల కష్టం ఉందని వారు ఉద్ఘటించారు. కార్యకర్తలు ఇదే స్పూర్తితో ప్రజలకు అత్యంత చేరువలో ఉండి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి బొజ్జ సంపత్, సీనియర్ నాయకులు పెంట లచ్చన్న, కంకణాల జ్యోతిబస్, గుమ్మడి శంకరయ్య, పెద్దోళ్ల ఐలయ్య, గడ్డం మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, దొడ్ల రాజయ్య, సాయిల్ల రాయామల్లు, తీగుల్లా రాజిరెడ్డి, లక్కాకుల రమేష్, సంజీవ్, ఎర్రోళ్ల రాములు, ఒగ్గు మల్లేశం, గుంటి అశోక్, మల్లెత్తుల అంజి, పొట్టాలా అశోక్, మారం నాగరాజు, హర్షవర్ధన్, పెసరు రాజు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు. రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 10 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు సోమవారం హాజరుపరచగా వారిలో 8 మందికి 16000 జరిమానా విధించారు. రెండోసారి పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 2000 జరిమానా విధిస్తూ కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా అనాథాశ్రమంలో వారికి అవసరమైన వస్తువులను పంపిణీ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు ట్రాఫికక్ సిఐ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అమ్మ పరివార్ అనాథాశ్రమంలో 75 కిలోల బియ్యం పంపిణీ చేశారు. దీనితో పాటు పండ్లు కూడా అందజేశారు. ఈ సందర్భంగా సిఐ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, మైనర్లకు వాహనం ఇవ్వకూడదని ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.



## చరవాణి అందజేత

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన తోట్ల రమేష్ చరవాణి పోగొట్టుకోవడం తో స్థానిక పోలీసు స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి చరవాణి ని గుర్తించి సోమవారం పోలీసు వారు బాధితునికి చరవాణి ని అందజేశారు ఈ సందర్భంగా వేసే నీలిమ మాట్లాడుతూ.... ఎవరైనా చరవారిని పోగొ ట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరా లు సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని మండల ప్రజలకు తెలిపారు అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాల లని తెలిపారు.



## హౌస్ లిస్టింగ్‌పై గ్రామస్థులకు అవగాహన

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల అభివృద్ధి అధికారి ఎంపిడిఓ దివ్యదర్శనరావు, సెన్సస్ టెక్నికల్ అసిస్టెంట్ మంచరామి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హౌస్ లిస్టింగ్ నిర్వహణ విధానంపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఎంపిడిఓ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి రావడం బిజెపి జెండా ఎగరడం ఖాయం

## మల్యాల బిజెపి అధ్యక్షులు మల్లేశం

మల్యాల ప్రభాతవార్త




రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, దేశం నుండి గల్లీ వరకు కమలం జెండా ఎగిరి వేస్తామని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు, సోమవారం మల్యాల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం వద్ద బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు, 1980లో కేవలం ఇద్దరు ఎంపీ లతో ప్రారంభమైన పార్టీ దినదినాభివృద్ధి చెంది మోదీ, అమిత్ షా నాయకత్వంలో మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చి, ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీగా అవతరించిందని , తెలంగాణలో కూడా అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు, కార్యక్రమంలో బోట్ల ప్రసాద్, జనగాం రాములు, గాండ్ల భూమేష్, గుండేటి గంగారం, సంఘ శంకర్ ,జవాజి రాజ్ కుమార్, నీలం రవి, ముకుంద గంగాధర్, దొమ్మాటి తిరుపతి, పులి సంకీర్, గంగిశెట్టి రాజేశం, బట్టు రవి, జిల్లాల రమేష్ లు పాల్గొన్నారు,




# అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ గా అలై కటుకం సురేందర్

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ , జైపూర్ రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన సందర్భంగా 202627 అలయనిస్టిక్ సంవత్సరమునకు గాను ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ గా కోరుట్ల కు చెందిన సామాజిక సేవకులు, ప్రధానోపాధ్యాయులు అలై కటుకం సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై. డాక్టర్ బాల గంగాధర శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా అలై కటుకం సురేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన అంతర్జాతీయ అధ్యక్షులు బాల గంగాధర్ శాస్త్రిజీ లకు కృతజ్ఞతలు తెలుపుతూ అలయన్స్ లీడర్స్ కు , సభ్యులకు అందుబాటులో ఉంటూ, సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. అలై కటుకం సురేందర్ ను అలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కటుకం రాజేంద్రప్రసాద్, క్లబ్ ప్రతినిధులు బండ్ల గజా నందం , కటకం జగదీష్,అవధూత రజనీకాంత్, పొద్దుటూరి రాజేశ్వర్ రెడ్డి, కొక్కుల శంకర్, అడ్లగట్ల సత్యనారాయణ, చాట్ల మహేష్, పేడిమల్ల రాజు, కైరంకొండ రాజ గంగాధర్ లు అభినందించారు.

# రాజారంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల ప్రభాతవార్త



మల్యాల మండలం లోని రాజారాం గ్రామంలో పోచంపల్లి కవిత బాలరాజు దంపతులు ఇందిరమ్మ ఇంటిని నిర్మాణం చేసుకోగా, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారి ఇంటిని ప్రారంభించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం విజయ్ కుమార్, ఎంపీడీవో స్వాతి, ఎం పి ఓ ఆమని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి, ముత్యంపేట సర్పంచ్ దారం ఆది రెడ్డి, నూక పల్లి సర్పంచ్ మిలిటరీ శ్రీనివాస్, రాజారం ఉప సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎడపల్లి రాజిరెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు,

# నూతన పంచాయతీ భవనం లో అడుగుపెట్టిన గొల్లపల్లి సర్పంచ్ నడిపి మల్లేశం

మల్యాల ప్రభాతవార్త



మల్యాల మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం లోకిసోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించి అడుగు పెట్టారు, నెలరోజుల క్రితం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం జరపగా, సర్పంచ్ నడిపి మల్లేశం , వార్డు మెంబర్లు కలిసి మళ్లీ మంచి ముహూర్తాన అడుగుపెట్టాలని నిర్ణయించుకోగా ఈ మేరకుసోమవారం నూతన భవనంలోకి పాలకవర్గం వెళ్ళింది, ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులను ఆహ్వానించగా హాజరైన అధికారులందరినీ ఘనంగాసన్మానించారు,

# కొండగట్టు అంజన్న ఆలయానికి గజవాహ్నాఅందజేసిన భక్తుడు

మల్యాలప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి సోమవారం గోదావరిఖని కి చెందిన శ్రీకాంత్ లత దంపతులు స్వామివారి సేవలకై ప్రత్యేకించి తయారుచేసిన సుమారు రూ, 80,000 విలువ కలిగిన గజవాహనాన్ని శ్రీ స్వామి వారికి సమర్పించుకున్నారు, ఈ మేరకు సోమవారం సాయంత్రం కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి సమక్షంలో ఈ గజవాహనాన్ని ఆలయానికి అప్పగించారు, ఆలయంలో ప్రత్యేక పూజలు సందర్భంగా శ్రీ స్వామివారి సేవలో ఈ గజ వాహనం ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు, ఈ సందర్భంగా భక్తులు శ్రీకాంత్ లతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి ఆశీస్సులను అందజేశారు, కార్యక్రమంలో ఆలయ స్థానాచారి కపిందర్, ఆలయ ఇన్స్పెక్టర్ అశోక్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు,

# మిగులు పనులకోసం ఎమ్మెల్యే సత్యంకు వినతి

రామడుగుప్రభాతవార్త :



రామడుగు మండల ఆర్ ఎంపి, పిఎంపీ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు సోమవారం నాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు.. సంఘం మిగులు పనులకోసం నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు..ఈ సందర్భంగా నూతన కమిటీని ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రావుపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి,అరెంపి సంఘం అధ్యక్షుడు మిట్టపెల్లి బాబ్జి ,గౌరవ అధ్యక్షుడు అలువాల సత్యనారాయణ, లక్ష్ మ్మణ్ గౌడ్, ప్రధానకార్యదర్శి రమణ, కోశాధికారి నాగరాజు, నూతన కమిటీ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

రామడుగు,ప్రభాతవార్త :



రామడుగు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోడీ రవీందర్ మాట్లాడుతూ ఏకాత్మ మానవవాద సైద్ధాంతిక పునాదుల మీద ఏర్పడి దేశ నిర్మాణం లో సమస్యల పరిష్కారనికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు సంటి జితేందర్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడుఎడవెల్లి రాం,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవేల్లి లక్ష మ్మణ్,బూత్ కమిటీ అధ్యక్షుడు కడారి శ్రీనివాస్,ఉత్తేమ్ కనుకరాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సివిల్ సప్లై రెవెన్యూ శాఖ దాడులు

## 48 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్ల నిల్వ, వినియోగంపై సివిల్ సప్లై శాఖ, రెవెన్యూ అధికారుల సంయుక్త దాడులు నిర్వహించగా, మొత్తం 48 ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయి. ఈ దాడులు ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎల్పీజీ అక్రమ వినియోగంపై ప్రత్యేక చర్యలలో భాగంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కోరుట్లలో కొన్ని హోటళ్లు, వ్యాపార స్థలాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయర్ డిటి ఉమాపతి మాట్లాడుతూ గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్యంగా ఉపయోగించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు కొనసాగుతాయని, రాష్ట్రవ్యాప్తంగా కూడా గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మల్యాల

ప్రభాతవార్త మల్యాల



మండలంలోని మానాల గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న సుతారి మల్లవ్వగంగారెడ్డిల ఇంటిని సోమవారం మల్యాల ఏఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మానాల సర్పంచ్ బల్మూరి పాపారావు తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కల సాకారం చేసేందుకే ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారందరికీ నియోజకవర్గంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో ఇండ్లు మంజూరు చేస్తుందని, ఎమ్మెల్యే సత్యం పంపించిన కానుకలను కూడా లబ్ధిదారునికి అందజేయడం జరిగిందన్నారు, కార్యక్రమంలో మానాల గ్రామ సర్పంచ్ పాపారావు తో పాటు కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష మ్మణ్, మరాఠీ బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్ బండి రవి గౌడ్, ముత్తయ్య, గంగాధర్, వార్డు సభ్యులు మమత మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు,

# మద్దుట్లలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

మల్యాలప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బిజెపి శ్రేణులు ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు, ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తల సభ్యత నమోదు కలిగిన బీజేపీ తెలంగాణలో కూడా అధికారం చేపట్టడమే లక్ష్యంగా పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు, ఈ సందర్భంగా ఆవిర్భావ సంబరాలు నిర్వహించుకున్నారు, కార్యక్రమంలో మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి, నాయకులు కెల్లేటి రమేష్, బొమ్మెన పరమేశ్వర్, చంద్రశేఖర్ గౌడ్, తిరుపతి, మల్లయ్య, మహేష్, సాయి ,నరేందర్ , శంకర్, సురేష్, తోట రవి, మల్లారెడ్డితో పాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు,

# సబ్కా సాత్ - సబ్కా వికాస్ సిద్ధాంతంతో బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండల పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలనకు వ్యతిరేకంగా 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన మహానేతల సేవలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన పార్టీ, అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని స్థాపించగా, నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" సిద్ధాంతంతో జాతి, మత, కుల భేదం లేకుండా దేశ ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ పారదర్శక పరిపాలన, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా పార్టీ పతాకావిష్కరణ, మహానేతల చిత్రపటాలకు పుష్పాంజలి, సేవా కార్యక్రమాల సంకల్పం, సభ్యత్వ విస్తరణపై చర్చలు నిర్వహించారు. గ్రామ స్థాయిలో బూత్ బలపరిచే కార్యక్రమాలు, యువతను రాజకీయాల్లోకి ఆకర్షించే కార్యాచరణపై



నాయకులు ఆలోచనలు పంచుకున్నారు. ప్రజలకు చేరువగా ఉండే సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు, ఎదురుగట్ల సర్పంచ్ కడారి తిరుపతి, నమిలి గుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ, వెంకటాంపల్లి మాజీ ఉపసర్పంచ్ ఆవునూరు తిరుపతి, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, లింగంపల్లి కుంటయ్య, బూత్ అధ్యక్షులు కల్లెడ్ల నరేష్, విజయ్, కంచరపుల మహేష్, సీనియర్ నాయకులు చింతకుంట గౌతమ్, ఎండ్ర్యాల రాజు, శ్రీహరి, సందే సారి శ్రీనివాస్, చీకోటి రాకేష్, సారా బాలయ్య, ఎండ్రాల నవీన్, ఎండ్రాల ప్రవీణ్, నేరెళ్ల మహేష్, లింగాల పెద్ద అంజి, లింగాల చిన్న అంజి, ఎండ్రాల నర్సింగం, దుద్దేటి ఎల్లయ్య, పంచెరుపుల సురేష్, దుద్దేటి వర్ధన్, దుద్దేటి శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు

**- వేములవాడ రాజన్న ఆలయ ఇన్‌ఛార్జి ఈవో అంజనా రెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈవో అంజనా రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా ఏర్పాట్లను ఆలయ ఇన్‌ఛార్జి ఈవో అంజనా రెడ్డి పర్యవేక్షించారు. ఆలయంలో నిర్వహిస్తున్న లడ్డూ తయారీ విభాగం, లడ్డూ కౌంటర్, పులి హోర ప్రసాదం నాణ్యత, అన్నదాన సత్రంలో భక్తులకు అందిస్తున్న వన్ డే భోజన సదుపాయంను పరిశీలించారు. అంతేగాకుండా నిత్య కళ్యాణం నిర్వహణ, సంబంధిత రికార్డులు, భక్తులకు తాగునీరు అందించే చలి వేంద్ర కేంద్రం వంటి సౌకర్యాలను పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండ మైసమ్మ జాతర

ప్రభాతవార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలో కొండ మైసమ్మ జాతర సోమవారం ఘనంగా జరిగింది. గ్రామ దేవత అయిన కొండ మైసమ్మకు జాతర ప్రతి ఏటా గ్రామస్తులుఘనంగా జరుపుకుంటారు. కొండ మైసమ్మ జాతర ఆనవాయితీగా వస్తున్న సందర్భంగా గ్రామస్తులు సమష్టిగా ఈ జాతరను నిర్వహిస్తారు పంటలు పండాలని వర్షాలు సమృద్ధిగా పడాలని పంటలకు ఎలాంటి కీడు నష్టం జరగకుండా చూడాలని ఈ జాతర కార్యక్రమాన్ని పూర్వీకుల ఆచరణగా నిర్వహిస్తారు కొండ మైసమ్మ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు సమిష్టిగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారుపాడి పంటలు వర్షాలు సమృద్ధిగా కురవాలని కొండ మైసమ్మను వేడుకుంటారు. ఈ జాతరకు ముఖ్య అతిథిగా తాసిల్దార్ వరలక్ష్మి ఎస్సై ప్రశాంత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల కర్ బాలాజీ, సర్పంచ్ కాశీరాం, ఉప సర్పంచ్ రేవతి గ్రామ పాలకవర్గం కొండ మైసమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సనుగుల పాఠశాలలో ముందస్తు బడిబాట

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల పరిధిలో సోమవారం ఇంటింటా ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందివ్వడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్. ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:



బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ 1980లో భారతీయ జన సంగ్‌గా స్థాపించబడ్డ పార్టీ కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమై, భారత దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వరుసగా మూడోసారి కేంద్రంలో కొనసాగుతుందన్నారు. రాజకీయ పార్టీ అయినప్పటికీ కేవలం దేశం కోసం ధర్మం కోసం మాత్రమే పని చేసే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి హనుమాన్లు, రేగుల రాజ్‌కుమార్, బోనాల శివ వివేక్ రెడ్డి, అన్నం నరసయ్య, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, బిల్ల కృష్ణ, గుడిసె మనోజ్, కేసరి యశ్వంత్ తదితరులున్నారు.

## గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తల సంకల్పం

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:** వేములవాడ రూరల్ మండలంలోని



నమిలిగుండపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షుడు, నమిలిగుండపల్లి ఉప సర్పంచ్ గుంటి వంశీకృష్ణ ప్రధానంగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ కార్యకర్తలు, ప్రజలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిన బీజేపీ అంచెలం చెలుగా ఎదుగుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా నిలిచిందని తెలిపారు.

# వేములవాడ వార్త



## నూతన ఎన్పీడీసీఎల్ ఏఈగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ



**రుద్రంగి ప్రభాత వార్త :** రుద్రంగి మండల నూతన ఎన్పీడీసీఎల్ ఏఈగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రుద్రంగి ఎన్పీడీసీఎల్‌సిబ్బంది నూతన ఎఈ శ్రీనివాస్ ను సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి సన్మానించారు. గతంలో ఏఈగా ఇక్కడ విధులు నిర్వహించిన కుమారస్వామి లైన్‌ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తుండగా కోరుట్లలో ఎఈగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ రుద్రంగి ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈశ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో లోవోల్టేజ్, విద్యుత్ పోల్స్, లూజ్ వైర్లతో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సిబ్బందిలతో పాటు తదితరులు ఉన్నారు.

## మోదీ పాలనలో దేశం సురక్షితం

### వేములవాడ అర్బన్ మండలం లోఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**వేములవాడ అర్బన్ ప్రభాతవార్త** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ చౌరస్తా వద్ద బీజేపీ ఆవిర్భావ దినోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ అనేది కార్యకర్తల నుంచి పుట్టిన పార్టీ అని, కేవలం దేశ ప్రయోజనాల కోసమే సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాల్లో యుద్ధ వాతావరణం నెలకొన్నా మన దేశంలో పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసరాలకు ఎటువంటి కొరత లేకుండా ప్రజలను కన్నబిడ్డల్లా కాపాడుకుంటున్నారని కొనియాడారు. బీజేపీలో కుటుంబ పాలనకు తావులేదని, క్రమశిక్షణే పునాదిగా పనిచేసే ఏకైక పార్టీ ఇదని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అర్బన్ మండల ప్రజలకు, పార్టీ కుటుంబ సభ్యులందరికీ వారు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్ స్టేషన్ స్థలాలు పరిశీలించిన ఎన్‌పిడిసిఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్

**చందుర్తి, ఏప్రిల్ 06: ప్రభాతవార్త:** చందుర్తి మండలం ఎన్గల్, లింగంపేట గ్రామాల్లోని నూతనంగా నిర్మాణం కానున్న సబ్ స్టేషన్ స్థలాలను సోమవారం ఎన్ పి డి సి ఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ రావు , రాజన్న సిరిసిల్ల ఎస్ ఈ భిక్షపతి సిరిసిల్ల డి ఈ అంజయ్య, సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ త్వరలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టి పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ సబ్ స్టేషన్ లు పూర్తి అయితే మల్యాల, మర్రిగడ్డ సబ్ స్టేషన్ లో లోడ్ తగ్గడంతో పాటు లో ఓల్టేజ్ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీని తయారు చేస్తాం

### గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కసరత్తు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా నారాయణరెడ్డి



**మంథని ప్రభాతవార్త:**రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని నిలబెట్టే విధంగా తాము నిరంతరం కృషి చేస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన " ప్రభాతవార్త " తో మాట్లాడారు భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం చేయడానికి రాష్ట్రస్థాయిలో కృషి చేస్తుందని దీనిలో భాగంగానే మంథని నియోజకవర్గంలో పార్టీ పునర్ నిర్మాణం చేయడంతో పాటు గ్రామస్థాయి నుండి చురుకైన కార్యకర్తలను తయారుచేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బిజెపిని ఉండే విధంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల్లో మంథని నియోజక వర్గం నుండి బిజెపి పార్టీకి రెండో స్థానంలో మెజార్టీ వచ్చింది అని తృతీయ స్థానంలో టిఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని వెనుకకు నెట్టి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి విజయం సాధించి మంథని గడ్డ పైన కాషాయ జెండా ఎగిరే విధంగా తామంతా కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచే విధంగా పునర్విభజన జరిగినను మంథని నియోజక వర్గం లో ఏర్పడే రెండు అసెంబ్లీ స్థానాల నుండి భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గట్టిగా పోటీని ఇచ్చారన్నారు. తనపై రాష్ట్ర పార్టీ బాధ్యతలను పెట్టి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని ఆదేశాలు జారీ చేసింది అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు తాను నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పర్యటించి పార్టీ స్థితిగతుల పైన పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రణాళికను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రెండు సంవత్సరాల్లో మంథని నియోజకవర్గంలో బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో బలోపేతమై అధికార కాంగ్రెస్ పార్టీకి ధీటుగా నిలబెడతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామాలకు వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రజలకు అందిస్తుందని ఈ విషయాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు వివరిస్తామని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు గురించి తెలియజేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చల్లా నారాయణరెడ్డి నియామాకంతో నియోజకవర్గం లోని కార్యకర్తల్లో ఉత్సహం నింపింది. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం మంథని నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకత్వం , కార్యకర్తలు స్తబ్దతగా ఉన్నారు. చల్లా నారాయణరెడ్డి కి రాష్ట్ర కార్యవర్గంలో కీలక బాధ్యతలు పార్టీ అప్పగించడంతో ఒక్కసారిగా నియోజకవర్గం లోని బిజెపి కేడర్లో తిరిగి ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో చల్లా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేస్తే తిరిగి పార్టీ కి పునర్ వైభవం రావడం ఖాయంగా కార్యకర్తలు భావిస్తున్నారు.

# శాత్రాజుపల్లిలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలోని శాత్రాజుపల్లిలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్ రావు, సబ్ ఇంజనీర్ సంతోష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి సర్పంచ్ చొప్పరి సదానందం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఈ నూతన సబ్ స్టేషన్ ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ చంద్రమోళి, ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్ బుచ్చం రావు హాజరయ్యారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ ఫాక్స్ చైర్మన్ యాదగిరి రావు, మండల సర్పంచుల ఫోరం



అధ్యక్షుడు బియ్యని శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల, యూత్ అధ్యక్షులు కారుపాకాల శ్రీకాంత్ పాల్గొన్నారు. వార్డు సభ్యులు ముంజం అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బోడ బాపు, సీనియర్ నాయకులు తూటి రఫీ, పీక శంకర్, తాటిపాముల శంకర్, డాక్టర్ చారి, గ్రామస్థులు ముంజం మల్లయ్య, గట్టయ్య, మల్లయ్య, రాజయ్య, సంతోష్, అశోక్, రమేష్ తదితరులున్నారు.

## పేదల సేవలో శ్రీపాద ట్రస్ట్

### ఉచిత కంటి వైద్య శిబిర బాధితులకు ఆపరేషన్లు

### ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



**ముత్తారం, ప్రభాతవార్త:** పేదల సేవలో శ్రీపాద ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ అవసరమున్న వారిని హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రికి పంపించేందుకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఈ బస్సును ఆయన సోమవారం పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుడుతూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ ఉచిత ఆపరేషన్లు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, అల్లాడి యాదగిరిరావు, చందు, దేవేందర్ తదితరులున్నారు.

## సందరెల్లిలో హ్యాండ్ బోరు మరమ్మతులు

**ముత్తారం, ప్రభాతవార్త:** సందరెల్లిలో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా హ్యాండ్ బోరుకు మరమ్మతులు చేయించినట్లు ఖమ్మంపల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య తెలిపారు. సోమవారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ సందరెల్లిలో గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ బోరును గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో గ్రామస్థులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి వీధిలో నీటి వసతి సక్రమంగా ఉండేలా పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆరెందకు నైట్ బస్సు వేయండి

### మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న

**మంథని రూరల్ ప్రభాతవార్త :**

మంథని మండలం అరెంద గ్రామానికి నైట్ హాల్ట్ బస్సును ఏర్పాటు చేయాలని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న డిఎం శ్రావణ్ కుమార్ ను కోరారు. గతంలో కరీంనగర్ డిపో నుండి మంథని మీదుగా ఆరెంద గ్రామానికి రాత్రి 8 గంటలకు నైట్ హాల్ట్ బస్సు ఉండేది అన్నారు. ప్రస్తుతం నైట్ హాల్ట్ బస్సు లేకపోవడంతో వెంకటాపూర్, మల్లారం, అరెందా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. నైట్ హాల్ట్ బస్సును తిరిగి ప్రారంభించి రాత్రి 8 గంటలకు మంథని బస్టాండ్ నుండి అరెందాకు వెళ్లి తిరిగి ఉదయం అరెంద నుండి మంథని మీదుగా కరీంనగర్ కు వెళ్లే విధంగా బస్సును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు డిఎం కు ఆయన వినతి పత్రం అందించారు

## ఉపాధి హామీ పనుల సమస్యలు పరిష్కరించండి



**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలం రత్నాపూర్ ఉపాధి హామీ పనుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు పలువురు ఉపాధి కూలీలు వినతిపత్రం అందచేశారు. నూతన యాప్ లో తమ పేర్లు ఉన్నప్పటికీ ఐరిష్, ఈకెవైసి సరిగ్గా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ సమస్యతో తమను ప్రతిరోజు పని కల్పించకుండా వెనకకు పంపిస్తున్నారని అన్నారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి లేదని పేర్కొంటున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు పెన్షన్ సరిగ్గా రాదని, తమకు కూడా ఉపాధి పనులు కల్పించాలని కూలీలు సర్పంచ్ ని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని కోరుతూ అధికారుల దృష్టి కి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామనిఆమె తెలిపారు.

# మంథని వార్త



## జనగణన ప్రిలిమినరీ సర్వేను ప్రారంభించిన తహసీల్దార్



**రామగిరి ప్రభాతవార్త:** జనగణన2027 ప్రిలిమినరీ సర్వేను రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సోమవారం మండల తహసీల్దార్ పర్నంది సుమన్ స్థానిక !!సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుమన్ మండల గణాంక అధికారి అల్వాల రమ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 700 నుంచి 800 జనాభా కు ఒక బ్లాక్ గా గుర్తిస్తామని తెలిపారు. మండలంలో 15 గ్రామ పంచాయితీలలో 128 ప్రభుత్వ టీచర్ లను ఎన్యుమరేటర్ లు గా నియమించడం జరిగిందన్నారు. 6 నుంచి 7 ఎన్యుమరేటర్ లకు ఒక సూపర్వైజర్ ను నియమించారని తెలిపారు. ఈ సారి డిజిటల్ యాప్ ద్వారా జనగణన సర్వే జరుగుతుందన్నారు. 34 ప్రశ్నలతో కూడిన సర్వే ఉంటుందని, ఖచ్చితంగా మొబైల్ నెంబర్ ఇవ్వాలని తహసీల్దార్ తెలిపారు. సెల్ఫ్ డిక్లరేషన్ కూడా చేసుకోవచ్చని, సర్వే కు ఎన్యుమరేటర్ లు వచ్చినపుడు ఓటీపీ చెప్పాలని వారు సూచించారు. మే11 వ తేదీ నుంచి జూన్09వ తేదీ వరకు ఫస్ట్ ఫేజ్ లో సర్వే జరుగుతుందని, ఇందులో పూర్తి హౌస్ డేటా వస్తుందని ఆయన తెలిపారు. ఫిబ్రవరి2027 నుంచి రెండో విడత కులజనాభా గణన సర్వే జరుగుతుందని అన్నారు. ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతుల ధాన్యానికి భద్రత కల్పిస్తాం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న



**మంథని ప్రభాతవార్త:**రబీ పంటకు సంబంధించిన ధాన్యం మార్కెట్ కమిటీ యార్డులో పోసుకున్న రైతుల ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న తెలిపారు. అకాల వర్షాలతో ఇబ్బంది లేకుండా టార్పలైన్ కవర్ తో పాటు ధాన్యాన్ని ఆరబెట్టుకునే విధంగా విశాలమైన స్థలం ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా రైతుల కోసం చల్లటి మంచినీటితో పాటు కూర్చోవడానికి బెంచీలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. యార్డు లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైయ్యేంత వరకు మార్కెట్ యార్డులో ధాన్యం వేసుకున్న రైతులు వారే తమ ధాన్యానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డులో కొనుగోలు ప్రారంభమైన తర్వాత పూర్తి బాధ్యత తాము తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రస్తుతం కొంతమంది రైతులు ధాన్యాన్ని మార్కెట్ యార్డులో పోసుకున్నారని వారి కోసం ఏర్పాటు సైతం చేశామని ఆయన తెలిపారు.

## సిఐటియు ఆధ్వర్యంలో బీటీ రణదీవే వర్ధంతి వేడుకలు




**రామగిరి ప్రభాతవార్త:**సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు గా వ్యవహరించిన బిటి రణదీవే 36వ వర్ధంతి వేడుకలు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రామగిరి మండల కేంద్రంలోని సెంటనరీకాలనీ ఆర్జిత్రీ సిఐటియు కార్యాలయంలో బిటి రణదివే 36వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి త్యాగాలను నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఎన్నోపోరాటాలకు నాయకత్వం వహించి తన జీవితాంతం కార్మికవర్గ ప్రయోజనాలకు అంకితభావంతో పనిచేశారని మహామేధావి మార్క్సిస్టు ఉపాధ్యాయుడనీ,జైలు జీవితం కుడా గడిపాడని బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడని అన్నారు..ఈ కార్యక్రమంలో దొమ్మటి కొమురయ్య, ఈ. కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, కె. వేణుగోపాల్, కారం సత్తయ్య, ఎం డి. హామేద్ పాషా, పి. రాజేశం, అబ్దుల్ ముతాకబీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి ఆద్వర్యం లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జండా గడ్డ వద్ద నాయకులు కొబ్బరికాయలు కొట్టి బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసి డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని తెలిపారు. ప్రపంచ దేశాలకు భారత్



ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సామ అనంతరెడ్డి, గజేంగి శ్రీనివాస్, బొల్లం శ్రీధర్, నక్క నరేష్, ఊటూరి రాజు గౌడ్, కాశెట్టి గంగాధర్, పప్పుల తిరుపతి, మహేందర్ రావు, పాటకూరి సత్యనారాయణ రెడ్డి తదితర కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణులకు ఉచిత నేత్ర సేవలు

### మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో, జగిత్యాల జిల్లా పెగడపెల్లి గ్రామ పంచాయతీ సమీపంలో రేకుర్తి కంటి ఆసుపత్రి , లయన్స్ క్లబ్ వసహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ చైర్‌పర్సన్‌గా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ శిబిరం లక్ష్యమని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల సమాజ సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్యలపై ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఆపరేషన్ సౌకర్యం కల్పించారు. ముఖ్యంగా ఆర్థికంగా



వెనుకబడిన వర్గాలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, వార్డ్ మెంబర్స్ నంది మహిపాల్, ఒరుగల అంజమ్మ, గంద్ర మంగ, బొమ్మన సరోజన , కొండ శిరీష, శంకర్ లయన్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు, గుండేటి గంగాధర్, లియోన్ క్లబ్ జగిత్యాల ప్రధాన కార్యదర్శి సామల శ్రీహరి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ పరామర్శ..ఆర్థిక సహాయం

బుగ్గారం ప్రభాతవార్త :



బుగ్గారం మండలం యస్వంతరావుపేట్ గ్రామంలో ఇటీవల కుక్క కాటుకు గురైన గ్రామ పంచాయితీ లో సపాయి పని చేస్తున్న దూడ లచ్చవ్వ ను పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్. వారి కుటుంభ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండడంతో వేముల సుభాష్ 5000 రూపాయలు ప్రస్తుత అవసరాలకు సహాయంగా ఇవ్వడం జరిగింది. వారి పరిస్థితిని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరికి సహాయ పడతామని హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా గోపులాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన వడ్డేపల్లి రవీందర్ మరియు న్యతరి లింగన్న కుటుంబాలను కలిసి పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సర్పంచ్ బీర్పూరి తిరుపతి ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మరిపెల్లి రవీందర్ రెడ్డి,గైని శ్రీను,రెంటం శ్రీధర్,బండారి మహేష్ తదితరులు ఉన్నారు.

## గర్రెపల్లి పిహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రారంభం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ)లో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బాలికల ఆరోగ్య రక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలకమని తెలిపారు. ముఖ్యంగా 1415 ఏళ్ల మధ్య వయస్సు గల బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తూ, అపోహలు, అనుమానాలకు తావులేకుండా నిపుణుల సూచనలు పాటించాలని కోరారు. ప్రతి అర్హత కలిగిన బాలిక ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ తీవ్రమైన వ్యాధులను నివారించవచ్చని వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గర్భిణీలకు శ్రీమంతం

### – టేక్ హోమ్ రేషన్ పంపిణీ



**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:** వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఎఎల్ఎమ్ఎస్‌సి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సంప్రదాయంగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి, టేక్ హోమ్ రేషన్‌ను పంపిణీ చేశారు. గ్రామీణ మహిళల ఆరోగ్యం, పోషకాహారం మరియు శిశు సంక్షేమంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్వాడీ టీచర్ గంగ జల , ఆశా వర్కర్ గీత , ఆయా సరిత కలిసి గర్భిణీలు, బాలింతలు, తల్లులు మరియు చిన్నారులకు ఆరోగ్య సూచనలు అందించారు. టేక్ హోమ్ రేషన్ వినియోగ విధానం, పోషకాహారం ప్రాధాన్యత, తల్లిశిశు ఆరోగ్యంపై వివరణ ఇచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఎండ్రాల ప్రసాద్ హాజరై, గర్భిణీలు మరియు బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఉపసర్పంచ్ జంగిటి పద్మ, వార్డు సభ్యులు కాతుబండ రాంప్రసాద్ గారు కార్యక్రమానికి హాజరై అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతను తెలియజేశారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి పట్నాల పుట్టదని కార్యక్రమం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి పట్నాలు కార్యక్రమం పురస్కరించుకొని సోమవారం పుటదని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వడ్లకొండ సత్తి గౌడ్, ఉపాధ్యక్షులు కొండ వెంకటేష్ గౌడ్, కార్యదర్శి కొండ శ్రీనివాస్ గౌడ్, గౌడ కుల బాంధవులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ప్రార్థించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఘనవంతం చేశారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

# ధర్మపురి వార్త

## విద్యుత్ ఏఈ రాజశేఖర్‌ని సన్మానించిన పాలకవర్గం



**బుగ్గారం ప్రభాతవార్త:** బుగ్గారం మండలం విద్యుత్ ఏఈ రాజశేఖర్ ను సోమవారం రోజున సర్పంచ్ నక్క రాజవ్వ, ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ విద్యుత్ ఏ ఈ రాజశేఖర్ బుగ్గారం మండలంలో సుమారు 150 పైగా విద్యుత్ స్తంభాలు ఏర్పరిచి రైతులకు మండల ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా లైన్మెన్ మరియు ఇతరేతర విద్యుత్ సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోనే శిక్షణా తరగతులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కు ప్రజా వాణిలో పిర్యాదు చేసిన చుక్క లతశ్రీ

### డిపివో కు ఆదేశాలు జారీ చేసిన అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్



**బుగ్గారం ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల షెడ్యూల్ ఆదేశాలను భే ఖాతర్ చేస్తూ, బుగ్గారం వార్డ్ సభ్యుల, గ్రామ ప్రజల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉద్దేశ్య పూర్వకంగా వార్డు సభ్యుల శిక్షణా తరగతులను బుగ్గారం మండల కేంద్రం నుండి శేఖల్ల రైతు వేదికకు మార్చిన బుగ్గారం ఎంపిడిఓ పై చట్ట పరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకొని బుగ్గారం మండల కేంద్రంలోనే నూతన వార్డ్ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహింప జేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో బుగ్గారం గ్రామ 11వ వార్డ్ సభ్యురాలు చుక్క లతశ్రీ పిర్యాదు చేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ ను పిలుచుకొని బుగ్గారం మండల కేంద్రంలోనే వార్డ్ సభ్యుల శిక్షణా తరగతులను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అనుక్షణమే జిల్లా పంచాయతీ అధికారి బుగ్గారం ఎంపిడివో వాసవి కి ఫోన్ కాల్ చేసి బుగ్గారంలోనే శిక్షణా తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంతో పాటు పోచమ్మ ఫంక్షన్ హాల్ లో, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ శిక్షణా తరగతుల నిర్వహణ కోసం అన్ని రకాల వసతులు ఉన్నాయని చుక్క లతశ్రీ అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ కు వివరించారు.

## పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ,ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ తో కలిసి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిబ్బంది కి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, పోలీస్ స్టేషన్ రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై డీసీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను ఎస్ ఐ మల్లేష్ ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని, మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గ్రామాలకు వస్తా.. ప్రజా సమస్యలు అక్కడే పరిష్కరిస్తా
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వెల్గటూర్ ప్రభాతవార్త :







ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు , జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎండపల్లి వెల్గటూర్ మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందు ముందుకు సాగుతున్నామని అన్నారు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అర్హులైన పేదలందరికీ న్యాయం చేకూర్తున్నామని అన్నారు 6 గ్యారంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయాలని ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు ధర్మపురి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వచ్చి సమస్యలు గుర్తించి వాటిని అక్కడే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు ఎండపల్లి వెల్గటూర్ మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ చెక్కులను మంత్రి అందజేశారు వివిధ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న 78 మంది లబ్ధిదారులకు 25,40 లక్షల విలువైన చెక్కులను మంత్రి ఈ సందర్భంగా అందజేశారు ముగ్గురు దివ్యాంగులకు మంత్రి స్కూటీ లను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## డంపింగ్ యార్డు రద్దుకై.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నేడు ప్రజలతో 24గంటల నిరాహారదీక్ష..

- కదులుతున్న గ్రామాలు..
- రాజకీయాలు వద్దు.. ప్రజల ప్రాణాలు ముద్దు..
- డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఏ రాజకీయ పార్టీతోనైన కలిసి పనిచేస్తా..
- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని



హుజురాబాద్-సిర్సపల్లి గ్రామాల సరిహద్దుల్లో నిర్మించతలపెట్టిన డంపింగ్ యార్డు వల్ల హుజురాబాద్ నియోజకవర్గంలోని 25గ్రామాల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచిఉందని, వ్యవసాయ భూములు, పశుపక్షాదులు, పంటపొలాలు, నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్న నియోజకవర్గ ప్రజలు గత 16రోజులుగా డంపింగ్ యార్డు రద్దుకై బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తుండగా.. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజల మనోభావాలకు గౌరవించి, డంపింగ్ యార్డు నిర్మాణంకై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, హుజురాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గంతో డంపింగ్ యార్డు రద్దుకై తీర్మాణం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, తక్షణమే డంపింగ్ యార్డు ఏర్పాటు విరమించుకోవాలని ఇప్పటికే ఆయన డిమాండ్ చేసారు. అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సబ్బండ వర్గాల ప్రజలతో రిలే నిరాహారదీక్షలు హుజురాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద ఏకదాటిగా కొనసాగుతుంది. ఈ దీక్ష శిబిరాలను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు శిబిరాలను సందర్శించి ఇప్పటికే మద్దతు తెలిపారు. గత నాలుగు రోజులుగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల నష్టపోయే గ్రామాల ప్రజలకు బాసటగా నిలిచి గ్రామాగ్రామాన సమావేశాలు నిర్వహించారు. ఈ నెల 7వ తేది మంగళవారం ఉదయం 10గంటల నుండి 8వ తేది ఉదయం 10గంటల వరకు జరపతలపెట్టిన ఎమ్మెల్యే రిలే నిరాహార దీక్షకు అనేక గ్రామాల ప్రజలతోపాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బారీ ఎత్తున దీక్ష శిబిరాలకు తరలిరానున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇందిరానగర్-శాలపల్లి గ్రామంలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ డంపింగ్ యార్డు రద్దుకై కలసివచ్చే రాజకీయ పార్టీలతోని వారు నిర్వహించే ధర్నాలలో తాను పాల్గొంటానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తేల్చిచెప్పారు. బిజెపి ఆధ్వర్యంలో 16వ రోజు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పాల్గొని వారి సంఘీభావం తెలిపారు. పార్టీలకు అతీతంగా డంపింగ్ యార్డు ఉపసంహరణకు అందరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. నేటి నుండి రేపటి వరకు జరుగనున్న నిరాహారదీక్షకు అన్ని గ్రామాల నుండి అక్క, చెల్లి, ప్రతి తల్లి అన్న, తమ్ముడు అందరు కలిసికట్టుగా కదలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రేపు హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌కు రాజకీయ పార్టీలకు అతీతంగా తరలివస్తున్న ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని నిబంధనలకు లోబడి నిర్వహించుకుందామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్పష్టం చేసారు. డంపింగ్ యార్డు రద్దు కోసం చేస్తున్న శాంతియుత ఆందోళనను రాజకీయం చేయవద్దని ఇది వ్యక్తిగతంగా నా కోసం కాదు.. ఇంకోకరి కోసం కాదు.. మన నియోజకవర్గ యువత భవిష్యత్తు కోసం మన ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం, ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం చేస్తున్న శాంతియుత పొరాటమని, అందరు కదలిరావాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ ప్రాంతంలోని వ్యాపార, వాణిజ్య వర్గాలు, రైతు కూలీలు కులసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా కదలిరావాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# పల్లెలకు కొత్త భవనాలు

- పంచాయతీ భవనాల ప్రారంభం..
- సంఘ భవనాలకు శంకుస్థాపన
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- రైతులకు సబ్సిడీ యంత్రాల ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో సోమవారం అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పంచాయతీ భవనాల ప్రారంభం, పలు పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో కళ్యాణ లక్షీ ్మ, షాది ముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వం అందించిన సబ్సిడీ యంత్రాలకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను రైతులకు అందజేశారు. అనంతరం చింతలపల్లి, దమ్మాయపేట, కోనాపూర్ గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. నమిలకొండ, పూడూర్, దమ్మాయిపేట, తిరుమలాపూర్, సూరంపేట గ్రామాలలో ఐదు స్వయం సహాయక సంఘాల భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, మూడు గ్రామ పంచాయతీ భవనాలను ఒక్కోటి రూ.20 లక్షల వ్యయంతో నిర్మించామని తెలిపారు. త్వరలో స్వయం సహాయక సంఘాల భవనాలకు ఒక్కోటి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపడతామని తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మండల అభివృద్ధి అధికారి స్వరూప, తహసీల్దార్ కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిని జ్యోతి, డీఈ చంద్రశేఖర్, ఏఈ చంద్రశేఖర్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, తిరుమలాపూర్ సర్పంచ్ అంజయ్య, కొడిమ్యాల ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య గౌడ్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని 14 నుండి 15 ఏళ్ల మధ్య వయసున్న బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ పూర్తి స్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ, డీసీపీ రాంరెడ్డిలతో కలిసి సోమవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న బాలికలు ఈ టీకా తీసుకునేలా మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు మరియు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమని, తల్లిదండ్రుల సమ్మతితోనే వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో డీఎంహెచఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, జడ్పీ సీఈఓ నరేందర్, డీఆర్‌డీఓ కాళిందిని మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లు లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కోయ శ్రీ హర్ష పాల్గొని బాధితుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చే అర్జీలపై తక్షణమే స్పందించాలని అధికారులకు వివరించారు. రాజీవ్ నగర్‌కు చెందిన ఆర్. రాధ విన్నవించిన డబుల్ బెడ్ రూమ్ ఇంటి దరఖాస్తుపై హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, తహసీల్దార్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విస్సంపేటకు చెందిన పి. కిట్టయ్య కోరిన ఇందిరమ్మ ఇంటి మంజూరు దరఖాస్తును పరిశీలించాలని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అగ్నిప్రమాద బాధితుడి విన్నపం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అగ్నిప్రమాద బాధితుడి విన్నపాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం స్వీకరించారు. మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన కన్నూరి రాజేశం తన గోడును కలెక్టర్ కోయ శ్రీ హర్షకు వెళ్లబోసుకున్నారు. మార్చి 22న ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైందని, సుమారు 3 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని రాజేశం కలెక్టర్ కోయ శ్రీ హర్షకు తెలిపారు. తమకు ఉండటానికి నీడ లేదని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఇటుక బట్టీ నియమ నిబంధనలపై పలు సూచనలు

**తహసీల్దార్ ధీరజ్ కుమార్**

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లా లో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న యజమానులకు సబ్ డివిజనల్ మీటింగ్ లో భాగంగా పెద్దపల్లి ఆర్డీవో ఆధ్వర్యంలో ఓదెల మండలం తహసీల్దార్ ధీరజ్ కుమార్ సమక్షంలో మండల పరిధిలోని జే టి ఆర్ ఇటుక బట్టి యజమానితో తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇటుక బట్టీలో పనిచేస్తున్న అంతర్రాష్ట్ర వలస నిర్మాణ కార్మికుల యొక్క సమస్యలు వారికి కల్పించవలసిన సౌకర్యాలు వేతనాలు అలాగే ఇటుక బట్టి నిర్వహణకు ఉండవలసిన నియమ నిబంధనలపై పలు సూచనలు చేస్తూ వేతనాల యొక్క రిజిస్టర్ మరియు రికార్డు మెయింటెనెన్స్ చేయించి చెప్పాలని డైలీ వైస్ రిజిస్టర్ ని ఇటుక బట్టి యజమానికి గుంటి సదానందం కు అందజేస్తూ పలు సూచనలు చేశారు ఈ సమావేశంలో తహసీల్దార్ ధీరజ్ కుమార్ తో పాటు మంథని సహాయ కార్మిక అధికారి డి రవీందర్ పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ప్రభుత్వ వైద్యాధికారి సహబజ్ ఖాన్, చిల్డ్రన్ ప్రొటెక్షన్ అధికారి పెద్దపల్లి ఇతరులు పాల్గొన్నారు

## పాడి పశువుల పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువత, లబ్ధిదారుల ఆర్థికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న పాడి పశువుల పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. స్కాప్ 202526 పథకం కింద జిల్లాకు మొత్తం 79 యూనిట్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 6 దరఖాస్తులు మాత్రమే అందాయి. అలాగే, ధర్మపురి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్ కింద కేటాయించిన 264 యూనిట్లకు గాను కేవలం 125 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. దరఖాస్తులు తక్కువగా ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం పొందే అవకాశం ఎక్కువగా ఉందని అధికారులు పేర్కొన్నారు. పాడి గేదెల పెంపకం పథకం క్రింద జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సీ నిరుద్యోగ యువత ఆసక్తి గల వారు ఏప్రిల్ 08, 2026. ఆన్‌లైన్ పోర్టల్‌సి జిజి .జీఓవి.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం తమ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## జిల్లాలో ఆహార భద్రత, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే మా ప్రాధాన్యం

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో ఆహార భద్రత మరియు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ఫుడ్ లైసెన్స్ అండ్ రిజిస్ట్రేషన్ మేళాలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 40 మంది ఆహార వ్యాపారులకు లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. అదేవిధంగా ఆర్బీఎస్కే కార్యక్రమం కింద విద్యార్థుల ఆరోగ్య స్క్రీనింగ్ కోసం 10 టాబ్లెట్లను పంపిణీ చేశారు. జిల్లాలోని రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ హాస్టళ్లలో పనిచేస్తున్న 180 మందికి పైగా వంట సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ, హైజీన్ మరియు "ఈట్ రైట్" అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆహార తయారీ, నిల్వ ప్రక్రియల్లో ఎటువంటి నిరక్ష్య్యం వహించకూడదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

**రామగిరి ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, లు అన్నారు. సోమవారం స్థానిక విటిసి లోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించే ఉచిత డ్రోన్ టెక్నీషియన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, లు ముఖ్య అతిథులుగా పాల్గొని, శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్వోటుజిఎం బి.వి. సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు వెంకటేశ్వర రావు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడానికే ఎన్.సి.డి. వైద్య శిబిరం

**తహసీల్దార్ సుమన్**

**రామగిరి ప్రభాతవార్త:**

ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడానికే ఎన్.సి.డి. వైద్య శిబిరం నిర్వహించారని రామగిరి మండల తహసీల్దార్ పర్వంది సుమన్, సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు లు అన్నారు. సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఎన్.సి.డి. వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడం లక్ష్యంగా పెట్టుకుని ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా 30 సంవత్సరాలు పైబడిన గ్రామస్తులు తప్పనిసరిగా హాజరై తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో ముఖ్యంగా షుగర్ (మధుమేహం) మరియు బీపీ (రక్తపోటు) పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని, ఈ పరీక్షల ద్వారా ముందుగానే వ్యాధులను గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యమవుతుందన్నారు. ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, ఏఎన్ఓ అల్వాల రమ్య, పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, ఏఎల్ హెచ్ పి కర్రావుల నవ్య, ఎఎన్ఎం మన్నాల రాణి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఆశా వర్కర్లు గడ్డం సునీత, అంగురి విజయలక్ష్మి, మేడ స్వరూప, పంజా శాంత, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్యపై ఇంటర్నెట్ షిప్

**జూలపల్లి, ప్రభాతవార్త:**



వేసవి సెలవుల్లో భాగంగా జూలపల్లి మండల కేంద్రంలోని ఎస్ ఎస్ మార్ట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల పెద్దాపూర్ విద్యార్థులకు వృత్తివిద్య పై 10 రోజులపాటు నిర్వహించనున్న ఇంటర్నెట్ షిప్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యంతర శిక్షణ అందించి, శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందివ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులందరూ సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ పెద్దాపూర్ ప్రిన్సిపల్ సరిత, ఒకేషనల్ ట్రైనర్స్ కొండరాజు, రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



సుల్తానాబాద్ మండల వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూసాల రోడ్డుతో పాటు కాట్నపల్లి, గర్రెపల్లి, రేగడి మద్దికుంట తదితర గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, మిఠాయిలు పంచుతూ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, గొట్టెముక్కల సురేష్ రెడ్డి, కడారి అశోక్ రావు, సొదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ దేశభక్తి, ప్రజాసంక్షేమ లక్ష్యాలతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చాతరాజు రమేష్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, వడ్లకొండ శివవర్ధన్, మల్క భాగ్యలక్ష్మి, పెరక రమేష్, మారం రమేష్, ఏనుగు రాజిరెడ్డి, వీరగోని కిరణ్, డాక్టర్ బుచయ్య, మనోహర్, శేఖర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చందుర్తి ప్రభాతవార్త:**

చందుర్తి మండలంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా వద్ద మండల అధ్యక్షులు మొకిలె విజేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980లో స్థాపించబడినప్పటి నుంచి దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు, ప్రారంభ దశలో కేవలం రెండు లోక్‌సభ స్థానాలతో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ఈ పార్టీ, నేడు దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొని జాతీయ స్థాయిలో అగ్రస్థానానికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, మర్రి మల్లేశం, నరేష్, మాట్కం మల్లేశం, పర్శరాములు, రాజశేఖర్, చిలుముల హనుమయ్య చారి, శ్రీనివాసరెడ్డి, దేవయ్య, చర్లపల్లి మహేష్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, బాలు, మోతినపల్లి మల్లేశం, జలగం శ్రీనివాస్, మారుపాక రమేష్, ఏగోలపు గణేష్ గంగాధర సురేష్, ధర్మపురి శ్రీనివాస్ వెంకన్న, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత మృతి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

అదనపు కట్నం కోసం పెట్టిన వేధింపులు భరించలేక వివాహిత పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన శివరాత్రి కవిత, కొమురయ్య దంపతుల పెద్ద కూతురు అశ్విని కి దామెర గ్రామానికి చెందిన ఆలకుంట కుమార్ అనే వ్యక్తి ఇచ్చి 11 సంవత్సరాల క్రితం వివాహం చేసినారు. వివాహం జరిగిన నాలుగు సంవత్సరాలు బాగానే కలిసి ఉన్నారు.కట్నం కింద ఐదు లక్షల నగదు, బంగారం పెట్టారు. వారికి ఒక కూతురు (9), బాబు (7) సంతానం కలరు. గత కొన్ని రోజుల నుంచి తన అల్లుడైన కుమార్ తన కూతుర్ని అదనపు కట్నం కింద ఐదు లక్షల రూపాయలు కావాలని వేధించేవాడు అలాగే కుమార్ తండ్రి సారయ్య, అన్న రాజు కూడా వేధించేవారు.గత మూడు నెలల క్రితం పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరుగగా జరిగిన రోజున మధ్యాహ్నం సుమారు రెండు గంటలకు తన అల్లుడు కుమార్ ఇంటికి వచ్చి తన కూతురిని కొట్టడం జరిగింది. తన అల్లుడు నువ్వు మా ఇంటికి వస్తే కట్నం తీసుకొని రావాలి లేదంటే మీ తల్లి గారి ఇంటి వద్దనే ఉండాలని తిట్టి వెళ్లిపోయాడు.అట్టి బాధ తన కూతురు భరించలేక పురుగుల మందు తాగగా వెంటనే జమ్మికుంటలోని విజయసాయి హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళగా అక్కడ డాక్టర్ పరీక్షించి మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని మెడికేర్ ఆసుపత్రికి రిఫర్ చేయగా అక్కడ తన బిడ్డ అశ్విని చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. తన కూతురు చావుకు కారణమైన తన అల్లుడు ఆలకుంట కుమార్, తల్లి లచ్చమ్మ, తండ్రి సారయ్య, అన్న రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో మండల బిజెపి బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ అధ్యక్షతన బిజెపి 47 వ సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి జెండాను ఎగురవేసి,దీనదయాళ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు నేతలు నివాళులు అర్పించారు. అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ బిజెపి ప్రపంచములో అతి పెద్ద పార్టీ అని, దేశము లో మూడు సార్లు అధికారంలో కొనసాగుతూ అట్టడుగు వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందించాలని బిజెపి ధ్యేయమన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహరాజు,నేతలు సాగర్ రెడ్డి,ఆదిరెడ్డి,పెద్ది మల్లా రెడ్డి, భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ బీపీసీఎల్ ఆధ్వర్యంలో కోచిలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు గిరిజన సంక్షేమ శాఖ ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది.భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో,భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సమన్వయంతో కేరళలోని కోచిలో గల స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు కోరుతున్నారు.మే2026 బ్యాచ్‌కు గాను తెలంగాణ రాష్ట్ర గిరిజన యువతకు ప్రత్యేకంగా 25 సీట్లు కేటాయించారు.ఎంపికైన అభ్యర్థులకు 6 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వబడుతుంది.ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్,ఇండస్ట్రియల్ వెల్డర్ ,ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నీషియన్‌ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్ ,టెక్నీషియన్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ కోర్సుల నందు శిక్షణ ఇవ్వనున్నారు,సంబంధిత విభాగాల్లో ఐటీఐ లేదా డిప్లొమా పూర్తి చేసిన వారు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.అభ్యర్థుల వయస్సు 25 ఏళ్లలోపు ఉండాలని శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి,భోజనం, లెర్నింగ్ మెటీరియల్స్, యూనిఫాం మరియు సేఫ్టీ షూస్ ఉచితంగా అందిస్తారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ద్వారా సర్టిఫికేషన్, ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి చేసి 2026 !!ఏప్రిల్ 10,లోపు సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు సూచించారు.

## అంబేద్కర్ జయంతి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 14న కరీంనగర్ లో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జరిగిన బహిరంగ సభ పోస్టర్లను సోమవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ పల్లె ప్రశాంత్ గౌడ్, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, మారపల్లి మొగిలయ్య, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్, మంద సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, కండె తిరుపతి, గిరవేణ శ్రీకాంత్, మల్లయ్య, మంద జగన్, బిసి ఆజాది ఫెడరేషన్ చిలకమర్రి శ్రీనివాస్, మాదుగుల ఓదెలు, తునికి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

చందుర్తి ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి వినయ్ కుమార్ ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్ ను సోమవారం ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పూలే దంపతుల ఆదర్శం తో ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఆధునిక బోధన వ్యూహాలతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ధర్మ టీచర్ యూనిటీ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ధర్మ టీచర్స్ యూనిటీ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న డీఏలను తక్షణం విడుదల చేయాలన్నారు. పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనిటీ జిల్లా కో కన్వీనర్ మల్యాల రామస్వామి, సభ్యులు అశోక్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీఐ కమిటీ చురుకుదనం

రవీంద్రభారతిలో జిల్లా స్థాయి సమావేశం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన బుర్ర సురేష్ జిల్లా సంయుక్త కార్యదర్శి (ఆర్టీఐ) రవీంద్రభారతి, హైదరాబాద్‌లో సమాచార హక్కు చట్టంపై జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులతో పాటు సమాచార హక్కు చట్టానికి సంబంధించిన పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, ఆర్టీఐ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.సమావేశంలో ఆర్టీఐ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడం, ప్రజలకు సమాచారాన్ని సమయానికి అందించడం, శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం పెరగడానికి ఆర్టీఐ చట్టం ఎంత ముఖ్యమో అధికారులు వివరించారు.జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ అభ్యర్థనలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ స్థాయి నుండి ప్రజల్లో ఆర్టీఐపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సంయుక్త కార్యదర్శి బుర్ర సురేష్ మాట్లాడుతూ ప్రజలకు సమాచార హక్కు వినియోగంపై స్పష్టత కల్పించడం, ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను మరింత బలపరచడం లక్ష్యంగా పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పులి మధుకర్ మరియు జిల్లా కన్వీనర్ కంటే మల్లయ్య , సమాచార హక్కు చట్టం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దొంతరవేన రమేష్ యాదవ్‌కు సన్మానం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



భారతీయ జనతా పార్టీ జమ్మి కుంట మండల అధ్యక్షుడిగా ఎన్నికైన దొంతర వేన రమేష్ యాదవ్ ను కరీంనగర్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి శాలువాతో సన్మా నించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

## ఘనంగా జర్నలిస్ట్ గండి రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;






జర్నలిస్ట్ గండి రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛాంబర్ లో శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా బిజెపి నాయకులు రంజిత్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను తనదైన శైలిలో చిత్రీకరించి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న రంజిత్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూడా మున్సిపల్ దృష్టికి తీసుకొని రావాలని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## శ్రీ సత్యసాయి ఆశ్రమంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



శ్రీసత్యసాయి ఆశ్రమంలో ఈనెల 23న జరిగే శ్రీ రామలింగేశ్వర ఆలయంలో పరమ శివుని విగ్రహ ప్రతిష్ఠాపన నిర్మాణం కొరకు సోమవారం పరంకుశం కృష్ణస్వామి,జయశ్రీ దంపతులచే జమ్మికుంట ఆస్థాన వేద పండితులు మండవేముల కపర్ది శర్మ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ45 వేల విలువ గల నందీశ్వరుని విగ్రహాన్ని సాయి ఆశ్రమానికి అందజేస్తున్నట్లు పరంకుశం కృష్ణ స్వామి జయశ్రీ దంపతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చిరాములు పేరెంట్స్ కమిటీ కోశాధికారి శాంతాదేవి వాస్తు నిపుణుడు రిటైర్డ్ ఆర్టీసీ కంట్రోలర్ సరిగొమ్ముల సాంబయ్య,ఆశ్రమ ప్రిన్సిపల్ బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూర్ లో ఆరోగ్య వారోత్సవాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలములోని కందికట్కూర్ లో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించారు. ఆహార భద్రత నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ అఖిల్, హెచ్ ఈ వో వెంకట రమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణురావు, రోషన్ గౌడ్, సూపర్ వైజర్ శోభా రాణి, రాజమ్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మీ ్మ, పద్మ, రజిత, ఏసుమణి మరియు సుష్మా తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



..తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం కస్బె కట్కూర్ గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ నేతలు జూపల్లి రాజేశ్వరరావు, పొన్నం లక్ష ్మణ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆపత్కాలంలో వైద్య ఖర్చుల కోసం అండగా ఉండాలని ప్రభుత్వం ద్వారా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీలకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నం లక్ష ్మణ్ గౌడ్, జూపెల్లి రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సాయి కుమార్ గౌడ్, పొన్నం వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఏకాత్మ మానవతా వాద సైద్ధాంతిక పునాదుల మీద ఏర్పడిందని, దేశ నిర్మాణంలో మరియు సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. దేశ సేవే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు అనిల్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయ గౌడ్, మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, నాగసముద్రాల సంతోష్, బత్తిని స్వామి, తిప్పారపు శ్రావణ్, పున్ని సంపత్, పండుగ లక్ష ్మణ్, లంకోజు చంద్రం, శంకరరావు, యాద సంపత్, చిమ్మన గొట్టు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతిరెడ్డి, భూత్ అధ్యక్షులు కూనబోయిన బాలరాజు పాల్గొన్నారు.

## తాళ్లపెల్లిలో లోవోల్టేజి సమస్యకు చెక్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని తాళ్లపల్లి గ్రామంలో నెలకొన్న లోవోల్టేజ్ సమస్యను అధికారులు సోమవారం పరిష్కరించారని సర్పంచ్ రచన వెంకట్రామిరెడ్డి తెలిపారు. గత కొద్ది రోజులుగా ఉన్న సమస్యను డిఈ అంజయ్య దృష్టికి

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల నామినేషన్ దాఖలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో భాగంగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన కో ఆప్షన్ అభ్యర్థులు సయ్యద్ తస్లిమా, నంది శంకర్, సయ్యద్ సోహెల్, కొండ అనూష శ్రీనివాస్ సిరిసిల్ల మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల అధికారి సాయి కృష్ణ కు నామినేషన్ పత్రాలను నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు పార్టీ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం

..తంగళ్ళపల్లి, ప్రభాత వార్త.

.తంగళ్ళపల్లి మండలం గోపాల రావ్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. లబ్ధిదారులు రంగు వనజ, బాలయ్య దంపతులు నాయకుల అందరిని సాధారంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పంపించిన కానుకను మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్, స్థానిక సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతి, పరుశురాం, సునీల్ రెడ్డి ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు నరసింగం గౌడ్, కల్లేపల్లి తిరుపతి రెడ్డి, పొన్నాల పరశురాము, సర్పంచ్ ప్రేమ్, గ్రామ శాఖ అధ్యక్షులు కడారి సునీల్ రెడ్డి, బైరి నేని రాము, మునిగేలా రాజు, మిరాల శ్రీనివాస్, కిషన్, మహిళా నాయకురాలు లహరి, పెద్దూరి తిరుపతి, శ్రీరామ్ గౌడ్, శ్రీనివాస్, మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 253 దరఖాస్తులు స్వీకరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణిలో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ నగేష్ అర్జీలు 253 స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఏకాత్మ మానవతా వాద సైద్ధాంతిక పునాదుల మీద ఏర్పడిందని, దేశ నిర్మాణంలో, సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. దేశ సేవే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల బిజెపి నాయకులు ఇటిక్యాల రాజు, వినయ్, రాజు, ఇటిక్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

## పారదర్శక పాలన కోసమే సెస్ విలీనం.

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలసి మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ సెస్ లో కోట్ల రూపాయల దోపిడి జరిగిందని అనిపించారు. ఎన్పీడీసీఎల్ ద్వారా సెస్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. నాలుగు రోజుల్లోనే 200 కనెక్షన్స్ ఇవ్వడం ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనం అని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష ్యంగా అడుగులు వేయడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అని అన్నారు. రైతులకు, పారిశ్రామికులకు తక్కువ ధరకే కనెక్షన్స్ అందిస్తుందని అన్నారు. దళారుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా మీ సేవ ద్వారా కనెక్షన్ పొందవచ్చు అని తెలిపారు. రైతులకు లాభం చేకూరేలా కేటగిరి వారిగా ధరలు, సర్వీస్ సేవలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింగం గౌడ్, డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, పరుశురాం, నాయకులు బైరినేని రాము, మునిగేలా రాజు, సునీల్ రెడ్డి, శ్రీరామ్ గౌడ్, మి రాల శ్రీను, లహరి, మల్లయ్య, కిషన్, అశోక్, ప్రేమ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పాటవ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు అందజేత

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండల కేంద్రములోని జెడ్పిహెచ్ఎస్ లో ఆయాగ్రామాల ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి ఆధ్వర్యములో ప్రతిభ పాటవ పోటీలను సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో అవూనూర్ గ్రామానికి చెందిన ఎండీ రిజ్వాన్ కు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి నితీష్ కుమార్ బందనకల్, తృతీయ బహుమతి విష్ణువర్ధన్ ముస్తాబాద్ లకు లభించింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నిమ్మ రాజిరెడ్డి చేతుల మీదుగా నగదు, గోల్డ్ మెడల్ లను అందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముల స్వామి గౌడ్, పవనశ్రీ, మంజుల, జ్యోతి, అంజయ్య, మల్లేశం, శ్యామ్ సుందర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యమని మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పత్తికుంటపల్లెలో ఎలుకపల్లి రేణుక, బోయిని పద్మ, ఇరుమల్ల కవిత ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లను సర్పంచి జుట్టు శేఖర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం అసంపూర్తిగా మిగిలిన ఫంక్షన్ హాలు పనులను ఆరంభించారు. ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మండల కేంద్రములోని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సొల్లక్రాంతి ఆధ్వర్యములో బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో బీజేపీపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లరపు సంతోష్ రెడ్డి, మండలప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, కరెడ్ల మల్లారెడ్డి, కోల కృష్ణ, జిల్లెళ్ల మల్లేశం, మండల ఉపాధ్యక్షులు చికోటీ మహేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, పప్పుల శ్రీకాంత్, దీటీ సత్యం, కటకం మహేష్, మీసా స్వామి, ఓరుగంటి సత్యం, పున్నాం అనిల్, రంజాన్ వెంకటేష్, సర్దని నందం, యాదగిరి, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు